నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
గురువారం 7 సెప్టెంబర్ 2023 www.navatelangana.com

బీజేపీని గద్దెదించాలి

- సీపీ(ఐ)ఎం జిల్లా నాయకులు లక్ష్మయ్య



హన్వాడ : ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీని వెంటనే గద్దె దించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఎం జిల్లా నాయకులు లక్ష్మయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం ఆదానీ, అంబానీలకు కొమ్ముకాస్తూ పేద ప్రజలను ఇబ్బందుల గురిచేస్తుందని అన్నా రు. రైతులకు గిట్టుబాటు ధర లేక ఎన్నో అవస్థలు పడుతున్నారని అన్నారు. గ్రామాలలో ఉన్న పేదలకు ఇల్లు లేని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి పని లేక వలసలు వెళ్లే పరిస్థితి నెలకొందన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వాలను గద్దె దించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎం. రాములు, రమణయ్య , గోపాల్ , చిన్నయ్య, రాకమయ్యా , బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిదేళ్లకు పంచాయతీల ఆడిట్




బాలానగర్ : తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పంచాయతీ కార్యాలయాలు ఆడిట్ నిర్వహించలే . 2014 నుంచి గ్రామపంచాయతీ రికార్డులను ఆడిట్ అధికారులు గత వారం రోజుల నుంచి ఆడిట్ని లెక్కలు తేలకపోవటంతో రికార్డులన్నీ పరిశీలిస్తున్నారు. బాలానగర్ మండలంలోని బాలానగర్. మోతీగనాపూర్. పెద్దాయపల్లి. ఉడిత్యాల .ఎమాజీపూర్ గ్రామాలలో అధికారులు ఆడిట్ నిర్వహిస్తున్నారు. ఒక్కొక్క గ్రామపంచాయతీకి ముగ్గురు, నలుగురు పంచాయతీ కార్యదర్శులు బదిలీ అయ్యారు. ప్రస్తుత కార్యదర్శి జగన్ విధులు నిర్వహిస్తూ అధికారులకు సహకరిస్తున్నారు.

వీడని ఉత్కంఠ..!

- అభ్యర్థుల ప్రకటనలో అయోమయం
- ఒక్కో సీటులో ముగ్గురికి పైగా పోటీ
- కల్వకుర్తి, కొల్లాపూర్ , నాగర్ కర్నూల్‌లో వీడని పీఠముడి
- కాంగ్రెస్లో గ్రూపులతో తలలు పట్టుకుంటున్న నాయకులు

ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది నాయకుల్లో ఉత్కంఠ కలిగిస్తోంది. ఇప్పటి వరకు బీఆర్ఎస్ అధిష్టానం మాత్రమే అభ్యర్థుల ప్రకటన చేసింది. మూడు స్థానాల్లో మాత్రమే బీజేపీ తమ అభ్యర్థులను ప్రకటించింది. ఇక కాంగ్రెస్ లో ఒక్కో సీటుకు ముగ్గురు ఆ పైగా పోటీ పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఆలస్యం చేస్తే ఆశావాహుల ఆందోళనలు ఎక్కువై మొదటికే ఎసరు వస్తుం దనే ఆందోళనలో నాయకులు ఉన్నారు. ముఖ్యంగా గెలుపు గుర్రాల పేరు తో అభ్యర్థుల ప్రకటన నాన్చితే నాయకులు, కార్యకర్తలు ఓటర్లు సైతం పార్టీకి దూరమయ్యే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ నాయకులు ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు.

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అధికార పార్టీకి వ్యతిరేక వాతావరణం ఉందనే చెప్పవచ్చు. దీనిని తమకు అనుకూలంగా మార్చడానికి కాంగ్రెస్‌కు అభ్యర్థుల ఎంపిక చిక్కుముడి వీడడంలేదు. అభ్యర్థులను ప్రకటిస్తే ప్రచారం చేసు కొని ఓటర్లను చేరుకోవచ్చు. నాగర్ కర్నూల్ జిల్లాలో నాగర్ కర్నూల్ ,కల్వకుర్తి, కొల్లాపూర్ లో ఇద్దరేసి నాయకులు కాంగ్రెస్ నుంచి పోటీపడుతున్నారు. నాగర్ కర్నూల్ నుంచి మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి కుమారుడు రాజేష్ రెడ్డి , కాంగ్రెస్ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. టికెట్ తనకంటే తనకే వస్తదని ఎవరి దీమా వారు వ్యక్తం చేస్తున్నారు. మర్రి జనార్దన్ రెడ్డి అంటే గిట్టని వారు ఒక జట్టుగా ఉండి బీఆర్ఎస్ ఓటమే లక్ష్యంగా పెట్టుకున్న వారికి కాంగ్రెస్ నాయకుల మధ్య ఉన్న తగాదాలు మింగుడు పడడం లేదు. అధికార పార్టీనీ వదిలి సొంత పార్టీ పైనే విమర్శల దాడులు చేస్తున్నారు. మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి అయితే దామోదర్ రెడ్డి అసమర్థుడని తేల్చేస్తున్నాడు. దామోదర్ రెడ్డి వర్గీయులు సైతం నాగం జనార్దన్ రెడ్డి సోయి తప్పి మాట్లాడుతున్నాడని, వయసు పెరగడంతో బుద్ధి మాంద్యం ఏర్పడిందనే విమర్శలు చేస్తున్నారు. స్థానిక నాయకులు కార్య కర్తలు అధిష్టానం ఎవరికి టికెట్ ఇస్తుందో తెలియక తలలు పట్టుకుంటున్నారు. వీరు ఇరువురు కలిసి ఉంటే బీఆర్ఎస్‌కు గట్టి పోటీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. కొల్లాపూర్‌లో సైతం కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలు రాజు కుంటున్నాయి. గత నాలుగు సంవత్సరాలుగా కాంగ్రెస్‌ను బలోపేతం చేసిన జగదీశ్వర్ రావు ను వదిలి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావును అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో జగదీశ్వరరావు అగ్గిలం మీద గుగ్గిలం అవుతున్నారు. టికెట్ రాకపోతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తాన< హెచ్చరిస్తున్నారు. రెండేళ్ల క్రితం బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరిన గంగినేని అభిలాషరావు తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. ఇక్కడ ఐక్యమత్యంతో కృషి చేస్తే అధికార పార్టీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిని సులభంగా ఓడించే అవకాశాలు కనిపిస్తున్నాయి. కల్వకుర్తి నుంచి ఏఐసీసీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే వంశి చంద్ రెడ్డికి టికెట్ ఇస్తున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇక్కడి నుంచి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ,కాంగ్రెస్ నుంచి టికెట్ ఆశిస్తున్నారు. రెండు సంవత్సరాలుగా ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షునిగా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. తండాలు గ్రామపంచాయతీ పరిధిలో మంచి పట్టు ఉంది. మహబూబ్‌నగర్‌లోను ఇదే పరిస్థితి నెలకొంది. ఇక్కడి నుంచి సంజీవ్ ముదిరాజ్, ఒబేదుల్లా కోత్వాల్ ,ఎన్ పీ వెంకటేష్ పోటీపడుతున్నారు. వీరిలో ఎవరికి టికెట్ ఇస్తారో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొన్నది. వనపర్తి లోను ఇదే పరిస్థితి. ముఖ్యంగా మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లెల చిన్నారెడ్డి మరోసారి టికెట్ ఆశిస్తున్నారు. ఎమ్మెల్యే, మంత్రి నిరంజన్‌రెడ్డి పోటీలో ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి సైతం పోటీ పడుతున్నారు. ఇక్కడి నుంచి యువజన కాంగ్రెస్ నాయకులు శివసేన రెడ్డి పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. మెగా రెడ్డికి అవకాశం వస్తే గట్టి పోటీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. గద్వాల సరిత తిరుపతయ్య ప్రభాకర్ రెడ్డి, అలంపూర్లో సంపత్ కుమార్ , మక్తల్ లో వాకిట శ్రీహరి, నారాయణపేటలో ఎర్ర శేఖర్ జడ్చర్లలో అనిరుద్ రెడ్డి పోటీపడుతున్నారు. కాంగ్రెస్ లో గ్రూపుల మధ్య సమన్వయం కుదిరి ప్రచారం చేస్తే బీఆర్ఎస్‌కు ప్రతికూల పరిస్థితులున్నాయి.

సమాజంలో జర్నలిస్టుల పాత్ర అమోఘం..

- వాసవీ క్లబ్ సేవలు హర్షనీయం
- ఆర్యవైశ్య జర్నలిస్టులకు ఘన సన్మానం
- మనోహర్ ఎస్పీ నాగర్ కర్నూల్

నవ తెలంగాణ - మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సమాజంలో జర్నలిస్టుల పాత్ర అమోఘం అని జిల్లా ఎస్పీ మనోహర్ అన్నారు. బుధవారం జర్నలిస్టు డే సందర్భంగా స్థానిక వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో ఆర్యవైశ్య జర్నలిస్టులను సన్మానించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఆయ నకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్ర మానికి క్లబ్ అధ్యక్షులు చిగుళ్లపల్లి జ్యోతి రమణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు నిజాలను నిర్భయంగా రాస్తూ సమాజంలో ఉన్న సమస్యలను వెలికితీస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తున్నారని అన్నారు. జర్నలిస్టుల సేవలు మరువలేని అన్నారు. జర్నలిస్టు డే సందర్భంగా వాసవీ క్లబ్ జర్నలిస్టులను సన్మానించడం అభినందనీయమని, వాసవీక్లబ్ భవిష్యత్‌లో కూడా ఇలాంటి సేవా కార్యక్ర మాలను ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ హకిం రాజేష్ మాట్లాడుతూ వాసవీ క్లబ్ ప్రాధాన్యతను చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరిస్తూ సమా జంలో సేవని లక్ష్యంగా 19 64 నుంచి పనిచేస్తున్నదని , ఈ సంస్థను కేసీ గుప్తా అనే ఆర్యవైశ్యుడు ప్రారంభించి కొద్దిగా ఉన్న జర్నలిస్టులను వారితో ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో ఆనాటి నుంచి ఈనాటి వరకు వాసవీ క్లబ్ జర్నలిస్టులతో ముఖాముఖి కార్యక్రమాలను చేపడుతున్నదని అన్నారు. జర్నలిస్టులు సమాజానికి ఎంతో ఉపయోగకరమైన వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ప్రసంగించారు. సీనియర్ జర్నలిస్టులు కందికొండ మోహన్, హకీం, కిషోర్ జర్నలిస్టులు కంచర్ల శ్యాంసుందర్ ,కందికొండ రమేష్ ,మల్లిపెద్ది రమేష్ , వెంకటేష్, బాదం పరమేష్ ,పాలాది యాదయ్య బుశెట్టి విజయభాస్కర్ ,అల్లంపల్లి రమేష్, పోలా శివప్రసాద్ ,హకీమ్ భరత్, గంధం ప్రసాద్, శ్రీహర్ష ,చిగుళ్లపల్లి రమణలను ఎస్పీ సన్మానించారు ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ వాసా రమేష్ బాబు పూర్వపు అధ్యక్షులు కోట్ర బాలాజీ డివి నారాయణ, బాదం శివకుమార్ , గంధం ప్రసాద్ ,కోశాధికారి అర్చన,రవికుమార్ , నాయకులు మోహన్ ,వనిత క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ శ్రీదేవి నాయకులు హేమారాణి, గీతారాణి, గీత, పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం



రాజాపూర్ : మండలంలోని తిర్మలపూర్ గ్రామనికి చెందిన బుర్ర కుమార్(28) ఆకస్మీకంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5000/-లు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన మం డల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, సీనియర్ నాయకులు పేరుమల్ల నర్సిములు, పొలేపల్లి నర్సిములు, కావాలి రాజు, కాకర్జాల సత్యం, నర్సింగరావు, గుడ్ల గోపాల్, మాలగల మహిపాల్, జీకే చిన్న, బీఆర్ఎస్ నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పనిచేయాలి

- ప్రతి నియోజకవర్గానికి డీఎస్పీ ఇన్‌చార్జి
- ఎస్పీ కే నరసింహ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రాబోయే రాష్ట్ర శాసనసభ ఎన్నికల నియ మావళి నియంత్రణ పర్యవేక్షణకు లోబడి పోలీసులు పని చేయాలని ఎస్పీ కే నరసింహ అన్నారు. బుధ వారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే రాష్ట్ర శాసనసభ ఎన్నికల నియమావళి, భద్రత చర్యల సందర్భంగా పోలీసు అధికారులు ముందస్తు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించ వలసిన నియమాలు, చేపట్టవలసిన చర్యలపై ఉన్నతాధికారులతో చర్చించారు. పోలీసులు అంద రూ ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ , క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. ఎన్నికల కమిషనర్ అధికారి ఆదేశాల మేరకు.. పోలీసు అధికారులు తమ విధులు నిర్వర్తించా ల న్నారు. జిల్లా లో 3 నియోజకవర్గాలైన, మహబూబ్ నగర్,జడ్చర్ల, దేవరకద్ర, నియోజకవర్గాలకు డీఎస్పీ లు ఇన్చార్జిలుగా ఉండి బందోబస్తు నిర్వహిం చాలని సూచించారు. ఎన్నికల సమయంలో పోలీసు అధికా రులు ఎన్నికలకు ముందు, ఎన్నికల రోజు, ఎన్నికల తర్వాత తీసుకోవాల్సిన చర్యలపై క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్య లు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో ఎలా ంటి సమస్యలు తలెత్తకుండా, సమస్యలు సృష్టించే వారినీ బైండోవర్ చేయాలన్నారు. ఇంతకు ముందు ఎలక్షన్స్ సమయంలో సమస్యలు సృష్టించే వారి పై పూర్తి నిఘా ఏర్పాటు చేయాలని చెప్పారు. సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టిసారించాలని అన్నారు. జిల్లా ఎలక్షన్ మేనేజ్మెంట్ ప్లాన్ ప్రకారం బందోబస్తు తయారు చేసుకోవాలని కోరారు. పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్ల దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉంటుం దని, అందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, రమణా రెడ్డి, లక్ష్మణ్, ఇన్స్పెక్టర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్, ఎలక్షన్ సెల్ టీమ్, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

తరాలు మారినా..
మారని తలరాతలు

- కూలడానికి సిద్ధంగా పంచాయతీ భవనం
- స్థలం లేక పంచాయతీ భవనం నిర్మించలేదు



బాలానగర్ : తరాలు మారినా.. తలరాతలు మారలేదని, ఎంతోమంది సర్పంచులు మారినప్పటికీ గ్రామపంచాయతీ భవనం చినుకు పడితే చాలు కురుస్తుంది. కార్యదర్శి కూర్చునే స్థలంలో పెంకులు ఊడిపడుతున్నాయి. బాలానగర్ మండలానికి 25 సంవత్సరాలు దివంగత వెంకట్ లక్ష్మారెడ్డి సర్పం చ్‌గా ప్రాతినిధ్యం వహించారు. అనంతరం గుమ్మల్ల కృష్ణారెడ్డి, ఆచారి, సాటి శ్రీనివాస్ యాదవ్, శాంతి దాస్ రామ్ నాయక్ , ప్రస్తుతం విజయలక్ష్మి తిరుపతి ప్రాతినిధ్యం వహించారు. పంచాయతీ భవనం గురించి ఎవరూ పట్టించుకో కపోవడంతో పైకప్పులు ఊడిపోతున్నాయి. నిధులు ఉన్నప్పటికీ స్థలం లేక పంచాయతీ భవనం నిర్మించలేకపోయారు. గతంలో జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం రూ.20 లక్షలు మంజూరు చేశారు.. స్థలం సరైన చోట లేకపోవడంతో భవనం నిర్మించలేకపోయినట్లు తెలిసింది.

పాఠశాలకు వంట సామాగ్రీ వితరణ



పెద్దకొత్తపల్లి : మండలంలోని యాపట్ల గ్రామానికి చెందిన ఎంపీ జహంగీర్, శ్రీశైలం అనే యువకులు పాఠశాలలో వంట సామాగ్రి లేనందున విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిసి బుధవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులైన ఎండీ షాకీర్ భాషకు అన్నం గిన్నె, కుక్కర్, సర్వ ,బేసిన్ గిన్నె, తదితర సామాగ్రీలను అందజేశారు. ఉదార స్వభావంతో తమ పాఠశాలకు సామాగ్రిని అందించినందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్, నిర్మల, అనూష, గ్రామస్తులు శంకరయ్య, కృష్ణయ్య గౌడ్, ఆసిఫ్ పాల్గొన్నారు.

కాంటాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రామ్మోహన్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఎన్ హెచ్ ఎం కాంటాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రామ్మోహన్ డిమాండ్ చేశారు. టీటీడీ కల్యాణ మండపం వద్ద చేపట్టిన సమ్మె ఆరో రోజు చేరిన సందర్భంగా బుధవారం దీక్ష శిబిరంలో మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఆరోగ్యశాఖలో వివిధ రంగాల ఉద్యోగుల కేటగిరి పనిచేయు ఉద్యోగులందరిని రెగ్యులర్ చేస్తామని చెప్పి నేటికీ దశాబ్ద కాలం పూర్తవుతున్న ఒక్క ఉద్యోగిని కూడా పర్మినెంట్ చేయలేదని అన్నారు. రాష్ట్రంలో దాదాపుగా 16000 మంది ఉద్యోగులు గత 23 సంవత్సరాలుగా పనిచేస్తూ చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పని చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద, బడుగు,బలహీన వర్గాలకు వైద్యం అందించడంలో వారి ప్రాణాలను కాపాడడంలో అత్యంత కీలక పత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని మేరకు.. స్కీంలో పనిచేస్తున్న కాంటాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం రూ.26000 చెల్లించాలని, హెల్త్ ఇన్సూరెన్స్, ప్రమాదాల వల్ల చనిపోయిన వారికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని , వారి కుటుంబానికి ఒక ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకిష్టమ్మ, జిల్లా కోషధికరి వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శులు ప్రవీణ్, శిరీష, జిల్లా ఉపాధ్య క్షులు విజయ్, సంతోష్, రవికుమార్, అశ్వాక్, రాఘవేంద్ర, మహిళా సోదరీ మణులుమంగమ్మ, గీత, హరిత, శాంతమ్మ, దివ్య, కవిత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫామ్ అందజేత

- ఎంపీటీసీ బెట్టరి రేణుక నాగరాజు



పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు తాలూకా స్థాయి ఎస్ జీఎఫ్ గేమ్స్ కబడ్డీకి సెలెక్ట్ కావడం తో వారికి బుధ వారం స్థానిక ఎంపీటీసీ బెట్టరి రేణుక నాగరాజు విద్యార్థులకు కబడ్డీ యూని ఫామ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్ది లేటి మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాల లోని విద్యార్థులు ఎస్ జీ ఎఫ్ కబడ్డీ గేమ్స్‌కు సెలెక్ట్ కావడంతో ఉదార స్వభావంతో కబడ్డీ గేమ్ విద్యార్థులకు యూనిఫాంలను అందజేసినందుకు ఎంపీటీసీ బెట్టరి రేణుక నాగరాజుకు పాఠశాలఉపాధ్యాయ బృందం విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపా ధ్యాయుడు మద్దిలేటి,కబడ్డీకోచ్ తుపాకుల శివ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



పెద్దకొత్తపల్లి : మండలంలోని వెనచెర్ల గ్రామానికి చెందిన సంపంగి కురుమయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. ఈ విషయం తెలిసినా ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ బాధితుడి ఇంటికి వెళ్లి మృతదేహం పై పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గంట్రావుపల్లి సర్పంచ్ పగడాల చిన్నయ్య , ఎంపీటీసీ రవికుమార్ , గ్రామ పెద్దలు ,యువకులు, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం

తెలకపల్లి : మండల కేంద్రానికి చెందిన అంకూరి శంకర్ గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి బుధవారం మండల కేంద్రానికి చేరుకుని బాధితుడిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసినట్లు మాజీ ఎంపీపీ బండ పర్వతాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలగౌడ్, ప్రకాష్, లక్ష్మయ్య,రెడ్డపాకుల లక్ష్మయ్య, వార్డ్ సభ్యులు స్వామి,కొమ్ము ఆనంద్, మల్లేష్ గౌడ్ , కొమ్ము అనిల్, రాజు ,కిరణ్ ,వినయ్ పాల్గొన్నారు.



కార్మికులను బేషరతుగా పర్మినెంట్ చేయాలి

- తెలంగాణ మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పీ.సురేష్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ప్రభుత్వ వైద్య రంగంలో దశాబ్దాల తరబడి కనీస వేతనాలకు నోచుకోక పెట్టి చాకిరికి గురవుతున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులను ప్రభుత్వం తక్షణమే బేషరతుగా పర్మినెంట్ చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పీ.సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రి కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని ఆసుపత్రి ఎదుట నిరసన, ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య సేవల రంగంలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా ప్రభుత్వం దగుల్బాజీ దోపిడీ ఏజెన్సీ టెండర్ల విధానాన్ని అమలు చేయడం వల్ల కార్మికులు తీవ్రమైన అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ విధానాన్ని స్వస్తి పలికి ప్రభుత్వమే నేరుగా కార్మికులకు వేతనాలు అందించాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం అందించాలని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన కూడా పాలకులు కోర్టు తీర్పుపై ఆదేశాలు ఇవ్వకుండా మీనామేషాలు లెక్కిస్తున్నారని ధ్వజమెత్తారు.కరోనా లాంటి ఆపత్కాల సమ యంలో కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రభుత్వం భరోసాగా హామీ ఇచ్చిందని, హామీని ఎందుకు నిలబెట్టుకోవడం లేదని ప్రశ్నించారు. రోగుల మల మూత్రాలు ఎత్తిపోస్తూ ప్రాణా లకు తెగించి వెలకట్టాలని సేవలందిస్తున్న కార్మికులపై మానవత దృక్పథంతో ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో జనరల్ ఆసుపత్రి బ్రాంచ్ యూనియన్ నాయకులు, కార్మికులు జె.నరసింహ, మొగులయ్య, దేవానంద్, బాలకోటి, పీ.యాదగిరి, ఏ.యాదగిరి, బాల్‌రాజ్, వీరాంజనేయులు, అంజి, మన్యం, భీమయ్య, రాములు నాయక్, నరేష్, శ్రీను, జగ్గ నాయక్, మహేష్, పద్మ,సత్యమ్మ, నాగమ్మ, వరలక్ష్మి, మల్లమ్మ, అం జమ్మ లక్ష్మి, తిరుపతమ్మ, లక్ష్మమ్మ, శిరీష, కవిత, గీత ,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
2
గురువారం 07 సెప్టెంబర్ 2023
www.navatelanaga.com

ఆర్థిక సహాయం

రేవల్లి : రేవల్లి మండలానికి చెందినటువంటి శ్రీమోద్రం భాస్కర్, సెప్టెంబర్ 4న మనస్థాపానికి గురై ఉరిపోసుకుని మరణించాడు. ఈ సంఘటన తెలుసుకున్న తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, ఆర్థిక సహాయం ప్రకటించగా, రేవల్లి గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శివరాం రెడ్డి, జడ్పీటీసీ భీమన్న మృతుడి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే మృతుని కొడుకు చదువుకోవడానికి అన్ని విధాలుగా సహకరిస్తారని మంత్రి భరోసా ఇచ్చారు.

బీసీ బంధుతో స్వయం ఉపాధి



రేవల్లి : మండల కేంద్రానికి చెందినటువంటి ఊరకొండా నాగరాజు తండ్రి వెంకటయ్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ బంధు పథకం ద్వారా లబ్ది పొందినాడు. లబ్ది పొందినటువంటి (లక్ష రూపాయల) డబ్బుతో బుధవారం నూతనంగా మండల కేంద్రంలో "బేకరీ" ఏర్పాటు చేశాడు. బేకరీ ప్రారంభించడానికి జడ్పీటీసీ భీమయ్య, పీఏపీఎస్ ఛైర్మెన్ లోడే రఘు యాదవ్, కో-ఆప్షన్ మెంబర్ ఎండి. ఖాజా, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శివరాం రెడ్డి, పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



వీపనగండ్ల : మండల పరిధిలోని బొల్లారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న శివుడు, రాణిల దంపతుల కూతురు రాట్లావత్ లహరి జన్మదిన పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు విద్యార్థుల మధ్య కూతురు జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని తల్లిదండ్రులు పేర్కొన్నారు పాఠశాలలో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని విద్యార్థులకు సహకరించడం అభినందనీయమని గ్రామస్తులు ఉపాధ్యాయులు కొనియాడారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరమేష్, ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, శివుడు, గోవర్ధన్, జయమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్ర సాధనకు ఉద్యమకారుడి సేవలు కీలకం

మదనాపురం : మలిదశ తెలంగాణ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ మదనాపురం మండల మాజీ అధ్యక్షులు వడ్డె రాములు జన్మదిన వేడుకలను దుప్పల్లి, అజ్జకోలు, తిర్మలాయపల్లె, మదనాపురం, కొన్నూర్, గోవిందహాల్లి గ్రామాలలో బుధవారం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉద్యమ సమయంలో రాష్ట్ర సాధనకు కృషి చేస్తూ,పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు చేసిన వడ్డే రాములు సేవలపై కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ జన్ను పద్మావతమ్మ వెంకట్ నారాయణ, జిల్లా రైతు బంధు సభ్యులు రవీందర్ రెడ్డి,మండల రైతు బంధు అధ్యక్షులు హనుమాన్ రావ్, సీనియర్ నాయకులు గోపిస్వామి, నాగన్న యాదవ్, వాసిరెడ్డి, ఆవుల బాలకృష్ణ, బావర్చి మహేష్, సత్యం యాదవ్ అశోక్, గోవిందహల్లి రమేష్, రవి, రాజవర్ధన్ రెడ్డి, మనోహర్, బాలస్వామి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం



పెబ్బేరు : పెబ్బేరు పురపాలక కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ప్రమోద్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. పట్టణంలోని పీజేపీ క్యాంప్ కాలనీ సమీపంలో ఏర్పాటు చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నూతనంగా పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ, శ్రీసాయి, ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి, జడ్పీటీసీ పెద్దింటి పద్మా వెంకటేష్, వైస్ చైర్మన్ కర్రస్వామి, కౌన్సిలర్లు, నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నేడు మండలానికి ఎంఎల్ఏ రాక

మదనాపురం : మండలానికి నేడు దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి వస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లీ యాదగిరి, యూత్ మండల అధ్యక్షులు రాజ్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో రెండో విడత గొర్రెల పంపిణీ ఉంటుందన్నారు. అనంతరం పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, యాదవ సోదరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

చెరువు కట్టపై మొసలి సంచారం



ఆత్మకుర్ : ఆత్మకూరు పట్టణానికి ఆనుకుని ఉన్న శ్రీ పరమేశ్వర స్వామి చెరువు కట్టపై మొసలి సంచరిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. మంగళవారం రాత్రి సంచరిం చినట్లు స్థానికులు గుర్తించారు. కట్టపై నుండి చిన్నచింతకుంట మండ లం, జిల్లా కేంద్రానికి నిరంతరం ప్రజలు ప్రయాణిస్తుంటారు. కావున ప్రజలు జాగ్రత్తగా వెళ్లాలని సూచన.

ఎస్‌జీఎఫ్ ఫుట్‌బాల్ సెలక్షన్స్ ప్రారంభం

రేవల్లి : వనపర్తి జిల్లాలో ఈనెల 8న జిల్లాస్థాయి ఫుట్‌బాల్ సెలక్షన్స్‌ని వనపర్తిలోని స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ జి.సురేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వనపర్తి జిల్లాలో నిర్వహించే పోటీలో పాల్గొను క్రీడాకారులు బాలురు, బాలికలు అండర్-17 అండర్-14 వారు పాఠశాల చదువుతున్న తరగతి యొక్క బోనఫైడ్ సర్టిఫికెట్ తీసుకొని ఉదయం 9గంటలకు హాజరుకావాలని తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



ఆత్మకూరు : పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జిల్లా, మండలస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సన్మానించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ సమాజ నిర్మాణం పాఠశాలలో నిర్మితమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మణ్ సింగ్, మండల పరిషత్ అధ్యక్షుడు బంగారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కోటేశ్వర్, జడ్పీటీసీ శివ రంజని, మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి



మదనాపురం : అంగన్ వాడి కేంద్రాలలో గర్భిణీలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని ఏఎన్ఎం శ్రీదేవి అన్నారు. పోషకమాసం సంధర్భంగా మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామ అంగన్వాడి కేంద్రాలను బుధవారం సందర్శించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. మంచి పోషకాహారాన్ని తీసుకోవడం వల్ల రక్తహీనత లేకుండా సుఖప్రావము జరుగుతుందన్నారు. పిల్లలు బరువు తక్కువగా ఉండకూడదని, అనారోగ్యంతో ఉంటే వెంటనే కోలుకోవడం చాలా కష్టమవుతుందని వెల్లడించారు. అలాంటి వారిపై అంగన్వాడిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం అక్కడున్న చిన్నారుల బరువులను పరిశీలించి వైద్య విధానంపై వివరించారు. కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి రామ్ చరణ్, అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే

- **సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ**

నవతెలంగాణ-వీపనగండ్ల

తెలంగాణ సాయిధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం మురళి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రోజుకు ధరలను పెంచుతూ సామాన్య పేద ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ మతోన్మాద విధానాలను అవలంభిస్తురని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో మహిళ పట్ల అరాచకాలకు, హింసకు పాల్పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 1 నుంచి 7 వరకు దశలవారీగా పోరాటానికి పిలుపునిచ్చామన్నారు. ఏడవ తేదీన జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మునుగోడు ఎన్నిక సందర్భంగా కమ్యూనిస్టులకు ఓటు బ్యాంకుగా వాడుకొని ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఏకపక్షంగా అభ్యర్థులను మిత్ర ద్రోహంకు పాల్పడిందన్నారు. నాడు భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు చేసిన తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రస్తుత బీజేపీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. నైజాం, ముస్లింలు కారణంతో ఆనాడు హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా వక్రీకరించి వాస్తవ పోరాట చరిత్ర వక్రీకరిస్తుందని విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని బీజేపీకి మాట్లాడే హక్కు లేదన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ ఉత్సవాల్ల జిల్లాలో సెప్టెంబర్ 10 నుంచి 17 వరకు పెద్ద ఎత్తున సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక



విధానాలపై పోరాటాలలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సర్పంచ్ మౌలాలి, మురళి, శేఖర్ రెడ్డి, వెంకటయ్య , ఆశన్న, ఈశ్వర్, బాలగౌడ్, రవి, ప్రసాద్, ఖాజా, హుస్సేన్ పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్**

నవతెలంగాణ-వనపర్తి



కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అధిక ధరలు, నిరుద్యోగం, ఉపాధి కుదింపును వ్యతిరేకిస్తూ గురువారం చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్ పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశంలో వేలాడుతా ఉన్న ప్రభుత్వం పట్టించుకోవట్లేదన్నారు. నిత్యవసర సరుకుల ధరల్ని తక్షణమే తగ్గించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారన్నారు. క్లోసింగ్ పార్టీల పోరాటాల ఫలితంగా ఉపాధి హామీ చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. కానీ నేడు ఆ చట్టానికి కోట్లు వచ్చి ఉపాధి కూలీల యొక్క బతుకులు ఆగం చేస్తా ఉన్నారన్నారు. ఈ దేశంలో ప్రతినిత్యం మహిళల పైన నిత్య కృత్య దాడులు జరుగుతా ఉందన్నారు. వాటినరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యమయ్యాయన్నారు. కులాలు, మతాల మధ్యన ఘర్షణాలు సృష్టిస్తూ తమ రాజకీయ పభం గడుపుకోవడం కోసం దేశంలో బీజేపీ అనేక రాష్ట్రాలలో మతాల మధ్య కులాల మధ్యన చర్చలు పెడుతూ రాజకీయ లబ్ది పొందడం కోసమే నేడు బీజేపీ పుట్టిన రాజకీయాలు చేస్తా ఉందన్నారు. ఒకవైపు పేదలపై భారాలు వేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ మరొకవైపు కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తుందన్నారు. రాష్ట్రాల హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం పెత్తనం చేస్తా ఉందన్నారు. విద్య, వైద్య సౌకర్యాలు ఉచితంగా కల్పించాలని పేదలందరికీ ఆవాసాలు కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ఖాళీ ఉద్యోగులను వెంటనే భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రాజెక్టులో కోల్పోయినంత భూసేకరణ చట్టం 2013 ప్రకారంగా నష్టపరిహారం ఇవ్వాలని, రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ చేయాలని కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. ఉద్యోగాలు కల్పించాలని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, గృహలక్ష్మి పథకాన్ని అందరికీ వర్తింప చేయాలన్నారు. కొత్త రేషన్ కార్డులు అవకాశం కల్పించి, కొత్త పింఛన్లు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. సమస్యల పైన సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం 5వ జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల అన్నారు. సంఘం ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని ఏడవ వార్డు పీర్లగుట్టలో బుధవారం నిరసన నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సైదా బేగం, హనీఫా బేగం, సవేరా బేగం, అభిజ బేగం, కాజాబి, గుడిబ, రహమత్ బేగం పాల్గొన్నారు.



ఈనె 9న జాతీయ లోక్ అదాలత్

వనపర్తి : ఈ నెల 9న వనపర్తి జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్.సునీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ అదాలత్‌లో సామరస్య ధోరణిలో రాజీపడ దగిన వివిధ రకాల కేసులపై న్యాయ స్థానాల చుట్టూ తిరగకుండా కేసులు పరిష్కారం చేసుకోవాలని సూచించారు. ఇరువర్గాల కక్షిదారులు రాజీపడి తమ కేసును పరిష్కరించుకోవాలనుకునే వారు జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసు పరిష్కారం చేసుకోవచ్చని తెలియజేశారు. అన్ని రకాల కేసులు సివిల్, క్రిమినల్ కుటుంబ తగాదాలు, మోటారు ఆక్సిడెంట్ కేసులు, తగాదాలు ఈ లోక్ అదాలత్‌లో రాజీపడవచ్చని తెలిపారు. అందువల్ల ప్రజలు వారి విలువైన సమయాన్ని, డబ్బుని ఆదా చేసుకోవడానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ మంచి అవకాశాన్ని జిల్లాలోని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈవీయంల వినియోగంపై అవగాహన



పెబ్బేరు : రాబోయే సాధారణ ఎన్నికల దృష్ట్య జిల్లా కలెక్టర్, వనపర్తి ఆదేశానుసారం బుధవారం పెబ్బేరు మండలంలోని రంగాపూర్, బునియదిపురం గ్రామమలలో ఈవీఎంల పనితీరుపై నాయబ్ తహశీల్దార్ గడ్డం శివకుమార్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవీఎంల యొక్క పనితీరు, ఓటు ఎలా వేయాలి, వేసిన ఓటును వీవీప్యాట్‌లో ఎలా సరిచూసుకోవాలనే విషయం తెలిపారు. ఈవీయం యంత్రాలపై ఓటరుదారులు వ్యక్తం చేసిన అనుమానాలను నివృత్తి చేశారు. రేపు జరుగబోయే ఎన్నికలలో బ్యాలెట్ పేపర్‌ను జారీ చేయడానికి బదులుగా ఈవీయం యంత్రాలను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. బ్యాలెట్ యూనిట్‌లో క్రమసంఖ్య, అభ్యర్థుల పేర్లు, వారి ఫోటోలు, చిహ్నాల జాబితా, దాని ప్రక్కన నీలం బటన్‌తో అందుబాటులో ఉంటుందని, ఓటరు తాను ఓటు వేయాలనుకుంటున్న అభ్యర్థి పేరు పక్కన ఉన్న నీలం బటన్‌ను నొక్కాలని సూచించారు. ఓటు వేసిన తరువాత అనవసర అపోహలకు పోకుండా పక్కనే ఉన్న వీవీప్యాట్‌లో సరిచుసుకోవాలి. ఓట్లు వేసే ప్రక్రియ ముగిసిన తరువాత కంట్రోల్ యూనిట్‌లో నమోదు అయిన ఓట్లు, వీవీప్యాట్‌లో పోలైన ఓటర్ స్లిప్స్ గురుంచి ఎలా సరిచూసుకోవాలి అనే విషయపై ప్రయోగాత్మకంగా చూపించి వివరించారు. ఇ కార్యక్రమంలో కళజాత బృందం వారు ఓటు విలువ గురించి చక్కని పాటలతో ప్రజలకు అర్థం అయ్యే విధముగా పాడి ఉత్తేజపరిచారు. కళజాత బృందం సభ్యులు యస్.శ్రీనివాసులు, జి.శివలింగం, డి.కృష్ణయ్య, యం.రాధ, ఆయా గ్రామాల ప్రజలు, బీఎల్‌ఓలు, పోలీసు అధికారి హెడ్ కానిస్టేబుల్ అబ్రహం పాల్గొన్నారు.

చెన్నారం గ్రామాన్ని సందర్శించిన అదనపు జిల్లా కలెక్టర్



నవ తెలంగాణ-రేవల్లి

మండల పరిధిలోని చెన్నారం గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం రైతువేదిక, అంగన్వాడీ పిల్లలను, తడిచెత్త, పోడిచెత్త ద్వారా చేసే వర్మి పిట్టు, హెల్త్ సెంటర్, టీకేపీ, నర్సరీ నిర్వహన తదితర అంశాలను పరిశీలించి, గ్రామ పంచాయతీలోని అన్ని రకాల రికార్డులను అదనపు కలెక్టర్ తిరుపతిరావు పరిశీలించారు. గ్రామ పంచాయతీలో రైతులకు వ్యవసాయంలో 'నాడు-నేడు' అనే శీర్షికతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బుక్‌లెట్ బ్రోచర్‌ను జిల్లా పంచాయతీ అధికారి సురేష్, ఎంపీడీఓ సుజాత, ఎంపీపీ భవానీ, గ్రామ సర్పంచ్ రమేష్ , గ్రామ రైతులతో కలిసి విడుదల చేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సానుకూలతతో స్పందించి ఇంకా బాగా కృషి చేసి అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన గ్రామంగా తిర్చిదిదాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాల్ రాజు, ఏఈఓ, అంగన్వాడీ టీచర్ రేణుకా, హైస్కూల్ యచ్‌యం కేశవులు, వార్డు సభ్యుడు రవింధర్ రెడ్డి, గ్రామస్తులు మద్దిలేటి, రాముడు, నెంబర్ కురుమయ్య, ఇసుక రాముడు, ఈశ్వరయ్య, బంకుల రాముడు, శేఖర్, గ్రామ పంచాయతీ సిబ్బంది షరీఫ్, కురుమయ్య, రమేష్, ఎల్లయ్య, వాటర్ మల్లయ్య పాల్గొన్నారు.

మున్సిపల్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ-వనపర్తి

మున్సిపల్ శాఖ పరిధిలో పనిచేసే ఏ రకమైన ఉద్యోగులనైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యాలయంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ జనరల్ బాడీ సమావేశము గడ్డం కుర్మయ్య అధ్యక్షతన బుధవారం నిర్వ హించారు. ఈ సమావేశానికి



యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎన్ఎమ్ఆర్, సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, వేతనాలను కేటగిరీల వారీగా చెల్లించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇస్తున్నట్లు 21,000 ఇవ్వాలని, ఆగస్టు 30 నుంచి సెప్టెం బర్ 30 వరకు దశల వారి కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా కార్మికులంతా వివిధ దశల్లో నిర్వహి స్తున్న కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రెండో పీఆర్సీ కమిషన్ సిఫారసు చేయబోయే ఐ.ఆర్ మధ్యంతర మృతిని మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులకు వర్తింపజేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ 10లక్షలు ఇవ్వాలని, వారసులు లేని వారికి 15లక్షల ఇవ్వాలన్నారు. ఆదివారాలు,



పండుగ సెలవులు, 8గంటల పని దినాన్ని వాటర్ వర్కర్స్‌తో సహ అందరికీ అమలు చేయాలని, మున్సిపల్ కార్మికులను భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డులో సభ్యులుగా చేర్చుకొని, వెల్ఫేర్ బోర్డు కార్డులు ఇచ్చి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లా యిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి, పట్టణ నాయకులు బాలు, వెంకటమ్మ, పద్మ, మన్యం, లాల్, గోపాల్, కురుమూర్తి, భగవంతు పాల్గొన్నారు.

పర్మినెంట్ చేయాలని సీడీపీఓకు సమ్మె నోటీసు

నవతెలంగాణ-వనపర్తి

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉద్యోగులను పర్మినట్టు చేయాలని, కనీస వేతనం రూ.26వేలు చెల్లించా లని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు ఇతర సమస్యలు పరిష్కరించాలని సెప్టెంబర్ 11 నుండి జరిగే నిరవధిక సమ్మెను వనపర్తి జిల్లాలో నిర్వహిస్తున్నామని వనపర్తి సీడీపీఓ కృష్ణ చైతన్యకు, వనపర్తి జిల్లా ఐసీడీఎస్ అధికారి సీనియర్ అసిస్టెంట్ డీడబ్ల్యూఓ సీనియర్ అసిస్టెంట్ చారికి సంఘం నాయకులు బుధవారం సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి, యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్టాంజనేయులు పాల్గొని ప్రసంగించారు. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించాలన్నారు. ఈ సమ్మెలో వనపర్తి జిల్లాలోని వనపర్తి, ఆత్మకూరు, పెబ్బేరు ప్రాజెక్టుల పరిధిలో ఉన్న అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, మినీ టీచర్లు అందరు కూడా సెప్టెంబర్ 11 నుండి సమ్మెలోకి పోతున్నారని సెంటర్‌లు బందు చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) జిల్లా అధ్యక్షులు శారద, జిల్లా కార్యదర్శి నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బి.కవిత, జిల్లా ఉపాధ్యక్షులు జ్యోతి, జిల్లా నాయకులు విజయ, భాగ్య లక్ష్మి , విజయ లక్ష్మి, రాఘవేంద్రమ్మ , రామేశ్వరమ్మ, సావిత్రి పాల్గొన్నారు.





పెబ్బేరు : మండలం కేంద్రంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి జరిగే సమ్మెకు సంబంధించిన విషయంపై సీడీపీఓకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శారద, లలిత, అలివేల, వెంకటమ్మ, నాగమణి ,ఇందిరా, బంగారమ్మ ,మాధవి ,జిలేపా బేగం ,ఫాతిమా బేగం, పారిజాతం, బాలమణి, పాల్గొన్నారు.

వనపర్తి డీపీఆర్ఓగా పి.సీతారాం నాయక్



వనపర్తి : నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు పౌర సంబంధాల అధికారిగా విధులు నిర్వహిస్తున్న పి.సీతారాంకు వనపర్తి జిల్లా పౌర సంబంధాల అధికారిగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ అశోక్‌రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత రెండు సంవత్సరాల ఆరు మాసాల నుండి నాగర్‌కర్నూల్ జిల్లాలో అదనపు డీపీఆర్ఓగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్న పి.సీతారాం కు వనపర్తి జిల్లా డీసీఆర్‌ఓగా పదోన్నతి కల్పిస్తూ బదిలీ చేశారు. వనపర్తి జిల్లా పౌర సంబంధాల అధికారి బాధ్యతలతో పాటు నాగర్‌కర్నూల్ జిల్లా డీపీఆర్ఓ ఇంచార్జ్ బాధ్యతలను నిర్వహించాలని రాష్ట్ర పౌర సంబంధాల శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. పదోన్నతి లభించిన డీపీఆర్ఓకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనం కలెక్టర్ జిల్లా అధికారులు అభినందనలు తెలిపారు.

కలెక్టర్‌కు వినతిపత్రం



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎకో పార్కు నుండి మెట్టుపల్లి వరకు 100 ఫీట్ల బైపాస్ రోడ్డుకు ప్రభుత్వం సర్వే నిర్వహిస్తున్నారని ఈ రోడ్డు వేయడం ద్వారా అనేక మంది రైతుల భూములు కోల్పోతున్నారని ఆ రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలని బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ నాగన్న మోని చెన్న రాములు బుధవారం కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్‌కు వినతిపత్రం అందజేశారు. దానికి గాను స్పందించిన కలెక్టర్ సర్వే చేయడం ద్వారా ఎంత నష్టపోతున్నారనెది తెలుస్తుంది కాబట్టి దానికి సహకరించాలని నష్టపోయేటటువంటి వారికి తప్పకుండా న్యాయం జరిగే విధంగా చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చెన్న రాములు మాట్లాడుతూ భూమి తప్ప వేరే ఆధారం లేని నిరుపేదలైనటువంటి రైతుల భూములు లాక్కుంటే వారి బ్రతుకు దరువు ఏమవుతుందో ప్రభుత్వం ఆలోచించాలని ఆయన అన్నారు. రైతులను సమావేశపరిచి సమన్వయంతో అవగాహన కల్పించి భూమికి బదులు భూమి ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, రైతులు కృష్ణ నాయక్, ఫకీరయ్య, సుగురు పద్మ, జగ్నీ, శంకర్ నాయక్ పాల్గొన్నారు

నవతెలంగాణ 3
నాగర్ కర్నూల్
గురువారం 07 సెప్టెంబర్ 2023 - www.navatelangana.com

సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం

కోడేరు : మండలంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో బుధవారం సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు పారదర్శకంగా గ్రామ పంచాయతీ గ్రామసభ తీర్మానాల ద్వారా ఎంపిక చేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు. ప్రభుత్వాలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను గ్రామ పంచాయతీ కార్యాలయాల దగ్గర నోటీసు బోర్డులో అతికించాలన్నారు. గృహ లక్ష్మి పథకానికి కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు ఇచ్చి గృహ నిర్మాణం జరిగేటట్టు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి.నరసింహ, మండల కమిటీ సభ్యులు ఎండి. మాలిక్, రమేష్, వెంకటమ్మ, ఈశ్వర్, పి.రవి, ఎం.వెంకటయ్య పాల్గొన్నారు.

భారత్ నుంచి ఇండియా తొలగించాల్సింది కాదు..?

కొల్లాపూర్ : భారతదేశంలో తొలగించాల్సి వస్తే కులం అనే మహమ్మారిని ఈ దేశం నుంచి నిర్మూలించాలని తెలంగాణ దళిత దండు వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు బచ్చులకూర బాల్‌రాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దేశ అసమానతలకు కారణం పెనుభూతం కులం, అత్యాచారాలకు, పరువు హత్యలకు, అవమానాలకు, విద్యకు, దాడులకు కులం ఈ దేశంలో పేదలు, ఎదుగుదల లేకపోవడానికి కారణం కులం కాబట్టి కులం అనే పదాన్ని రాజ్యాం గం నుంచి తొలగించాలని పేర్కొన్నారు. నిచ్చెనమెట్ల కుల వ్యవస్థ మనుషుల్ని విడగొట్టడంతో ఆర్థిక అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. వార్డ్ మెంబర్ నుంచి ఎంపీ దాకా పోటీ చేసిన అభ్యర్థితో కేవలం 5మంది మాత్రమే ఓట్ల క్యాంపెయిన్ చేసేలా చట్టాల్ని తీసుకురావాలన్నారు. ఎన్నికలు వారం రోజుల్లోగా ముగిసే సంస్కరణలు రావాలి. ఎట్లాగైనా ధనాన్ని ఖర్చు చేయకుండా ప్రణాళికలు రూపొందించాలని కోరారు. ఈ దేశంలో ప్రజలందరికీ విద్య, వైద్యం, కనీసం గూడు వీటి పైన ఈనెల 18 నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల ద్వారా చర్చ జరగాలని ఆశిస్తున్నామని తెలిపారు.

ప్రతి ఎకరాకు సాగునీరు అందించాను : జూపల్లి



కొల్లాపూర్ : శ్రీవారి సముద్రం ద్వారా గ్రామ రైతాంగానికి ప్రతి ఎకరాకు సాగు నీరు అదించాననీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని, గ్రామంలోని ప్రతి గడపకు తిరుగుతూ ప్రజల దగ్గరికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. అలాగే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ సింగోటం గ్రామాన్ని గతంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించానని, సింగోటంతో పాటుగా చుట్టూ పక్కల గ్రామాల ప్రజలకు విద్యుత్ సమస్య ఉండొద్దని గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సీఎం రాజశేఖర్ రెడ్డితో మాట్లాడి సింగోటం శ్రీవారి సముద్రానికి అధికంగా నిధులు కేటాయించి మహాత్మా గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గ్రామ రైతాంగానికి ప్రతి ఎకరాకు సాగు నీరు అదించానన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకుందామని జూపల్లి ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మండల, సింగోటం గ్రామ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్‌లు, సింగిల్ విండో డైరెక్టర్‌లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

పదవులను అమ్ముకున్న అవినీతిపరుడు ఎమ్మెల్యే

- దళితుల భూములను కబ్జా చేసిన చరిత్ర నీది
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ



అచ్చంపేట : పార్టీలో జెండా పట్టి పని చేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇవ్వకుండా డబ్బులకు అమ్ముకున్న అవినీతిపరుడు, అధికార అహంకారంతో దళితుల భూములను కబ్జా చేసిన చరిత్ర ఎమ్మెల్యే గువ్వల బాలరాజుది అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ ఆరోపించారు. బుధవారం పట్టణంలోని లింగాల రోడ్డులో మురికి కాలువలను, డ్రైనేజీలను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అచ్చంపేటను సిద్దిపేటగా మారుస్తానని పదేపదే సమావేశాలలో గొప్పగా ఉపన్యాసాలు ఇస్తున్నారు. మురికి కాలువ, డ్రైనేజీ నిర్మాణం అసంపూర్తిగా వదిలేసి ఆరేళ్ల గడుస్తున్న ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. రోడ్డు ఇరుకుగా ఉండడంతో ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అచ్చంపేట పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. వంద పడకల ఆసుపత్రి అని గొప్పలు చెప్పుకుంటున్న ఎమ్మెల్యే అందులో కనీసం రోగులకు మందులు లేవు, వైద్య సిబ్బంది లేరన్నారు. ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అవినీతి అక్రమాలు అరాచకాలకు అంతం పాడే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ప్రాజెక్టుల పేరుతో అచ్చంపేట నియోజకవర్గ ప్రజలను, రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఐదేళ్ల గడుస్తున్నా నేటికీ ప్రాజెక్టులకు అధిగత లేకుండా పోయిందని ఆరోపించారు. తిరిగి ప్రాజెక్టుల పేరుతో డ్రామాలాడుతూ మరో మారు ఎన్నికల్లో గెలవడానికి బాలరాజు కుట్రలు పొందుతున్నాడన్నారు. ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పి అచ్చంపేట నుంచి వనపర్తి జిల్లాకు సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సయ్య యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ వై.శ్రీనివాసులు, న్యాయవాది రాజేందర్, గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ హరిచంద్ర, మహబూబ్ అలీ, రామనాథం, గౌరీ శంకర్, మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, ఆకారపు అంజి, కటకం రఘు రాం, రాఘవులు పాల్గొన్నారు.

'ప్రజల కర్తవ్యాన్ని అడ్డగించడం పోలీసులకు తగదు'

తాడూర్ : ప్రశ్నించడం ప్రజల కర్తవ్యం, ప్రజల కర్తవ్యాన్ని పోలీసులతో అడ్డగించడం తగదని బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ అన్నారు. బుధవారం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తాడుర్ మండలం, ఇంద్ర కల్ గ్రామాన్ని సందర్శించారు. ఇంద్రకల్ గ్రామంలోని గుడిసెలను పరిశీలించి, అట్లాగే డబుల్ బెడ్ ఇండ్లు కడతామని వేసిన పిల్లర్లను కూడా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2014 బీఆర్ఎస్ మెనిఫెస్టోలో పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. దాదాపు 10ఎండ్లు గడుస్తున్న ఆ హామీ ఎందుకు నెరవేరడం లేదని తీవ్రంగా దుయ్యబట్టారు. డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్‌ను సీఎం చేయాలని ప్రజలకు విన్నవిం చారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, జిల్లా ప్రధాన కార్య దర్శి రాంచందర్, అసెంబ్లీ అధ్యక్షులు మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, తాడుర్ మండల ఇంచార్జ్ దేవదాస్ ముదిరాజ్, మండలాల అధ్యక్షులు లక్ష్మణ్, ఆర్.శివశంకర్, యకులు మహేష్, శ్రీహర్ష ముదిరాజ్, శ్రీరాములు, కృష్ణ, బాలనాగులు, ప్రకాష్, తిరుపతి, జగన్, శ్రీశైలం, రాజు, బంగారయ్య రాము, గణేష్, శేఖర్, రాజేష్, సురేష్, వెంకట్, నాగరాజు, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు డి.రాముడు, రామకృష్ణలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

తెలకపల్లి : మండల కేంద్రంలోని ఎస్ఆర్ పాఠశాలలో బుధవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను చిన్నారి విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషాధారణతో కోలాటాలు ఆడడం అందరినీ అలరించింది. అనంతరం ఉట్టి కొట్టి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ హరిత రెడ్డి, కరస్పాండెంట్ రాజు, ప్రిన్సిపల్ సత్య లక్ష్మి ఉపాధ్యాయులు రాములు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జూపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

కొల్లాపూర్ : మండల పరిధిలోని ఎల్లూరు గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు సంబంధించిన పలువురు నాయకులు బుధవారం జూపల్లి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు శేఖర్‌రెడ్డితో పాటుగా గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి : సీఐటీయూ

నాగర్‌కర్నూల్ డెస్క్ : రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న 22వేల మందిని వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని వారంరోజుల నుంచి పాత కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాకు బుధవారం ఆయన సంఘీభావం తెలిపారు. అందులో భాగంగా సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. తెలంగాణ వస్తే కాంట్రా క్టు వ్యవస్థ ఉండదని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో వేలాది మంది కాంట్రాక్ట్ పద్ధతిన పని చేస్తున్న ముఖ్యమంత్రికి కనిపించడం లేదన్నారు. మరొకవైపు సమాన పనికి సమాన వేతనం అమలు చేయకుండా న్యాయవ్యవస్థ తీర్పులనే అగౌరవపరుస్తు



న్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా సర్వ శిక్ష అభియాన్‌లో పని చేస్తున్న వారందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్య దర్శి పొదీల రామయ్య, యూనియన్ జిల్లా అధ్యక్షులు రమేష్‌రెడ్డి, పాల్గొన్నారు.

కల్వకుర్తిలో లిక్కర్ మాఫియా..!

- కోటి రూపాయలకు మద్యం దుకాణం కొనుగోలు..



కల్వకుర్తి టౌన్ : కల్వకుర్తిలో మద్యం మాఫియా చెలరేగిపోతుంది. మద్యం అమ్మకాలలో విచ్చలవిడిగా లాభాలు అర్జిస్తున్న వ్యాపారులు ఎన్ని డబ్బులు అయినా పెట్టి మద్యం షాపులు కొనుగోలు చేయడానికి ముందుకు వస్తున్నారు. ఇటీవల హైదరాబాద్ కు చెందిన ఓ వ్యాపారికి కల్వకుర్తిలో లక్కీ డీప్ ద్వారా ఓ మద్యం దుకాణం వచ్చింది. పట్టణానికి చెందిన కొంతమంది వ్యాపారులు సదరు వ్యక్తితో బెరసారాలు చేసి కోటి రూపాయలకు మద్యం దుకాణం కొనుగోలు చేసినట్లు సమాచారం. గత కొంతకాలంగా కల్వకుర్తిలో మద్యం వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి మందు బాబులను దోపిడి చేస్తున్నారు. మద్యం దుకాణంలో అన్ని రకాల బ్రాండ్లు అమ్మాల్సి ఉన్నప్పటికీ ఏ బ్రాండ్ పైన అయితే లాభం వస్తుందో ఆదే బ్రాండ్ మద్యం మాత్రమే దుకాణాలలో అమ్ముతున్నారు. మరి కొంతమంది వ్యాపారులు మద్యం దుకాణాలలో నకిలీ మద్యం విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మద్యం దుకాణాలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సిన ఎక్సైజ్ సిబ్బంది మామూళ్ల కు ఆశపడి చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అందుకే కల్వకుర్తిలో మద్యం దుకాణాలకు విపరీతమైన గిరాకీ ఏర్పడింది. ఉమ్మడి జిల్లాలో ఎక్కడ లేని విధంగా కల్వకుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 17 మద్యం దుకాణాలు ఉంటే 883 టెండర్ వేశారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో చెప్పగానే తెలుస్తుంది.

-అధిక ధరలకు మద్యం అమ్మకాలు..

కల్వకుర్తి పట్టణంలో మద్యం వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. మొత్తం ఏడు దుకాణాలలో ఒక మద్యం దుకాణంలో కేవలం హెూల్ సేల్ వ్యాపారులకు మాత్రమే మద్యం విక్రయిస్తారు అందులో బీరు బాటిల్ పైన పది రూపాయలు అధికంగా, ఫుల్ బాటిల్ మీద 40 అధికంగా వసూలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయంపై ఎక్సైజ్ శాఖ సిబ్బంది చూసి చూడనట్లు వదిలేయడం పట్ల పలువురు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది ఎక్సైజ్ శాఖ అధికారులు స్థానిక మద్యం వ్యాపారులకు కొమ్ము కాస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి ఆకస్మిక తనిఖీలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

టెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి : అదనపు కలెక్టర్



నాగర్‌కర్నూల్ డెస్క్ : జిల్లాలో సెప్టెంబర్ 15న జరిగే టెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ కె.సీతారామారావు అధికారులను ఆదేశించారు. బుధవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే టెట్-2023 పరీక్షల ఏర్పాట్లతో అదనపు కలెక్టర్ పరీక్షల నిర్వహణకు సంబంధిత అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ టెట్ పరీక్షలను సమన్వయంతో నిర్వహించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు సంసిద్ధులు కావాలన్నారు. జిల్లాలోని నాగం కర్నూల్ పట్టణంలో 22 పరీక్ష కేంద్రాలు, కల్వకుర్తి పట్టణంలో 2 పరీక్ష కేంద్రాలు, అచ్చంపేట పట్టణంలో 6 పరీక్ష కేంద్రాలు, బిజినపల్లి మండల కేంద్రంలో 6 పరీక్ష కేంద్రాలల్లో టెట్టు పరీక్షలు నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. ఈనెల 15వ తేదిన నిర్వహించే పరీక్షలో పేపర్-1, పేపర్-2 ఉంటాయని తెలిపారు. టెట్టు పరీక్ష మొదటి పేపర్ ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహిస్తున్నామని 36 పరీక్షా కేంద్రాలలో 8539 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. అలాగే పేపర్-2 పరీక్ష మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు 28 పరీక్షా కేంద్రాలలో 6468 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని పేర్కొన్నారు. మొత్తంగా 15007 మంది అభ్యర్థులు టెట్ పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షల భద్రత కోసం పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాట్లు, ప్రశ్న పత్రాలకు రెవెన్యూ, విద్యా శాఖల సంయుక్తంగా పర్యవేక్షించమని ఆదేశించామన్నారు. పరీక్షల పర్యవేక్షణకు జిల్లాస్థాయి అధికారులను నోడల్ అధికారులను నియమించినట్లు ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల నిర్వహణకు విద్యుత్ శాఖ నిరంతరం విద్యుత్ జరిగే విదంగా, మునిపాలిటీ నుంచి శానిటేషన్, తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల నిర్వహణ ఏర్పాట్లు, పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో లైట్లు, ఫ్యాన్ల ఏర్పాటుతో పాటు గాలి, వెలుతురు ఉండే విధంగా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు కూడా ఏర్పాటు చేయాలని, మహిళ అభ్యర్థులను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేయాలని సూచించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షల నిర్వహణ చేపడుతున్నామని ఆయన వివరించారు. సెల్ ఫోన్లకు అనుమతి లేదని, అలాగే ఆర్టీసీ అధికారులు పరీక్షా సమయాలను అనుసరించి ఆర్టీసీ బస్సులను నడపాలన్నారు. పరీక్షాల కేంద్రాల ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లను మూసివేయించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి గోవింద రాజులు, ఆర్డీఏ ఎర్రి స్వామి, డీపీఆర్ఓ సీతారాం, కలెక్టరేట్ ఈవో శ్రీనివాసులు, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్‌రావు, మున్సిపల్ కమీషనర్ యాదయ్య, ఆర్టీసీ డీఎం టి.దేవరాజ్, విద్యుత్ శాఖ ఏడీఈ ఆదిశేషయ్య, వైద్య ఆరోగ్యశాఖ తరపున నరసింహ, పోలీస్ శాఖ తరపున ఎస్‌బీసీఐ బాబు, అచ్చంపేట కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉన్నతి, లక్ష్య ని సమర్థంగా అమలు చేయాలి

- ఉన్నతి రాష్ట్ర కో-ఆర్డినేటర్ సువర్ణ వినాయక్
- పాఠ్య ప్రణాళికలతో బోధన జరగాలి



నాగర్‌కర్నూల్ డెస్క్ : ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ అమలులో ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని, అదే స్ఫూర్తితో ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలను తరగతి గదుల్లో సమర్థవంతంగా అమలు చేయాలని ఉన్నతి రాష్ట్ర కో-ఆర్డినేటర్ సువర్ణ వినాయక్ అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల చివరి రోజు ఉన్నతి శిక్షణా తరగతులను ఆయన డిఈఓ గోవిందరాజులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉపాధ్యాయులు విద్యాభివృద్ధి కోసం చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. ఉన్నతి శిక్షణ తరగతిలో ఆయన మాట్లాడుతూ.. 6వ తరగతి నుంచి 9వ తరగతులకు ఉన్నతి, 10వ తరగతికి లక్ష్య కార్యక్రమంలో ఉపాధ్యాయులకు బోధన సోపానాలపైన శిక్షణ అందించామన్నారు. ఉన్నతి కార్యక్రమం ద్వారా లర్నింగ్ ఇంప్రూమెంట్ ప్రోగ్రాం ఫోకస్ చేసి భాష, అంకగణిత సామర్థ్యాలు సాధిస్తూ తరగతి వారి సామర్థ్యాలు అందుకోవాలన్నారు. పదిలో అత్యధిక విద్యార్థులు గుణాత్మక ఫలితాలు సాధించడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఏకరూప ప్రణాళిక మైక్రో ప్లానింగ్ ఉండాలని, నవంబర్ 13 నుంచి డిసెంబర్ 21 వరకు ప్రతి రోజు ఉదయం ఒక గంట పాటు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు.పాఠశాలల్లో విద్యా ప్రణాళిక ఏర్పాటు, వినూత్న బోధన అభ్యసన కార్యక్రమాల అమలు చేస్తూ బోధన పద్ధతులను అనుసరించాలన్నారు.బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ ప్రణాళికాబద్ధంగా జరగాలని, ప్రతీ పీరియడ్ కూడా సోపానాల ప్రకారం నిర్వహించాలన్నారు. దీనివల్ల ఆశించిన ఫలితాలు సక్రమంగా, వేగంగా సాధించడానికి అవకాశముంటుందన్నారు. ఒక్కొక్క పాఠానికి ఎన్ని పీరియకు ఎ అవసరమైతాయో, ఏ పీరియడ్లో దేనిపై అవగాహన కల్పించాలో, తదుపరి పీరియడ్లో అభ్యాసం దేనిపై కల్పించాలో సబ్జెక్టు ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఈ అధ్యాయంలో మొదటి 45 నిఎల సమయంలో ఏఏ సోపానాల ప్రకారం బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలో, రెండవ 45 ని?లలో పిల్లలకు అభ్యాసం కల్పించేటప్పుడు ముందు పాఠంలోని విషయం అమరిక వాటి ప్రాధాన్యత గురించి వివరించాలన్నారు. తరగతి గదిలో చిత్రాల బోధన పద్ధతుల ద్వారా పిల్లలు మాట్లాడడం వల్ల పిల్లలు వినడం పట్ల, పాఠంపట్ల ఆసక్తిని కనబరుస్తారు. పాఠం పట్ల పిల్లల్ని సంసిద్ధుల్ని చేయడానికి, పిల్లలలో భయం పోగొట్టి స్వేచ్ఛగా మాట్లాడించడానికి, ఆలోచించడానికి, అభిప్రాయాలు వ్యక్తం చేయడానికి, సమర్థంగా మాట్లాడగల నైపుణ్యాన్ని పెంచడానికి పిల్లలందరినీ భాగస్వామ్యం చేయడానికి ఈ బోధనా పద్ధతుల అనుసరించాలని సూచించారు. వెలుగు, అభ్యాస మిత్ర వర్క్ బుక్స్, జాలీ ఫోనిక్స్ అమలు, లైబ్రరీల వినియోగాలను తప్పనిసరిగా అమలుపరచాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా పాఠ్య ప్రణాళికలను అమలు చేయాలని సూచించారు.సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక పాఠ్యప్రణాళికలను అమలుపరచాలని సూచించారు. డీఈవో గోవిందరాజులు మాట్లాడుతూ.....ఉన్నతి లక్ష్యాలను ప్రతి విద్యార్థికి అందేలా బోధనా వద్ధతిలో ఉండాలని సూచించారు.జిల్లాలో ఉపాధ్యాయులకు ఉన్నతి శిక్షణా తరగతులు పూర్తి అయ్యాయని తెలిపారు.ఇప్పటివరకు 1466 మంది సబ్జెక్టు ఉపాధ్యాయులకు శిక్షణ అందించామని తెలిపారు.ప్రతి విద్యార్థి సబ్జెక్టు సామర్థ్యాలు పెంచడమే లక్ష్యంగా ఉన్నతిని తరగతి గదిలో సమర్థవంతరా అమలు చేయాలని సూచించారు.ఉన్నతి జిల్లా కోఆర్డినేటర్ షర్ఫుద్దీన్ ఎస్ ఆర్ జి రవి ప్రకాష్ నోడల్ అధికారి కురుమయ్య ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలకు సీపీఐ(ఎం) నిరసనలు

నాగర్‌కర్నూల్ డెస్క్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు ప్రజావ్యతిరేక విధానాలను తీవ్రతరం చేశాయని వాటిపై ప్రజా ఉద్యమాలు నిర్వహించి వెనక్కి కొడ తామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి.అశోక్ అన్నారు. బుధవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మల్కాపూర్, మంతటి గ్రామాలలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ప్రజాధనాన్ని కట్టబెడుతున్నదన్నారు. దళితులు గిరిజనులు, మైనా ర్టీ వర్గాలపై దాడులను పెంచిందన్నారు. తొమ్మిదేం డ్ల కాలంలో భారీగా పెంచిందన్నారు. రాష్ట్ర ప్రభు త్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి అడుగులకు మడుగులు కేసీఆర్ పరిపాలన కొనసాగి స్తున్నాడని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతి రేక విధానాలపై వారంరోజుల పాటు నిరసనలు ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని తెలిపారు. కార్య క్రమంలో సీపీఐ(ఎం) నాయకులు నాగరాజు,





తిరుప తయ్య, వెంకటయ్య, రాములు, ఈశ్వర్ పాల్గొన్నారు.

కల్వకుర్తి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థ పాలన వల్ల నిత్యవసర వస్తువుల ధరలు విపరీతం గా పెరిగి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఆంజనేయులు మండి పడ్డారు. పెరిగిన ధరలకు వ్యతిరేకంగా కల్వకుర్తి మండలంలోని ముకురాల గ్రామంలో బుధవారం స్థానిక నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం చేప ట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేం ద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు ఆకాశాన్ని తాకాయన్నారు. పెరిగి న ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకు లు, కేవీపీఎస్ జిల్లా నాయకులు జగన్, గ్రామ కమిటీ నాయకులు వెంకటయ్య, హు స్సేన్, పరమేష్, సిద్ధయ్య, గౌస్, చంద్రయ్య పాల్గొన్నారు.

నిరవధిక సమ్మె గోడపత్రిక విడుదల



బల్మూరు : ఈనెల 11 నుండి అంగన్వాడీల నిరవధిక సమ్మె గోడపత్రిక బుధవారం రైతు వేదిక వద్ద విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహయ కారదర్శి మల్లేష్, సీఐటీయూ నాయకులు లాల్ మహ్మద్, అంగన్వాడి యూనియన్ నాయకురాలు మంజుల శాంతమ్మ ఉన్నారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా వెట్టి చాకిరి చేయించుకుంటుందన్నారు. గత 40ఏండ్ల నుంచి అంగన్వాడీ వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు, చిన్నపిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ విద్యాబుద్ధులు నేర్పుతున్న అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కడుపునిండా వారికి అన్నం పెట్టడం లేదన్నారు. ఇచ్చే వేతనాలతో కుటుంబం గడవక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అంగన్వాడీ వర్కర్స్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో అనేక దఫాలుగా పోరాటాలు చేసి హక్కులకు అడుగుతుంటే ప్రభుత్వం పరిష్కారం చేయకుండా నిర్లక్ష్య ధోరణి వహిస్తూ వారి డిమాండ్ల పరిష్కారం చేయడం లేదన్నారు. అందుకని 45రోజుల ముందు రాష్ట్ర ప్రభుత్వానికి మా డిమాండ్లు పరిష్కారం చేయకపోతే సమ్మె చేస్తామని ప్రభుత్వానికి సమ్మె నోటీసు అందజేశారు. అయినా ప్రభుత్వము అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కారించకపోవడం వలన ఈ నెల 11 నుంచి నిరవధిక సమ్మె చేయబోతున్నామని, డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె కొనసాగుతుందన్నారు. అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని తదితర డిమాండ్లతో సమ్మె చేయబోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను బెదిరించిన కార్మిక సంఘాలను బెదిరించిన భయపడేది లేదని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో బల్మూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ఎమ్మెస్సీ కెమిస్ట్రీలో దరఖాస్తులకు ఆహ్వానం

అచ్చంపేట : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల సమీపంలో నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ పీజీ కళాశాలలో కెమిస్ట్రీలో 2023-24 విద్యా సంవత్సరానికి ప్రవేశం పొందుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ నిరీక్షణ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ కోర్సులలో 40శాతం మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తులను చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు వెంట కులం, ఆదాయం, ధ్రువీకరణ పత్రాలు జత చేయాలనీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీహెచ్‌సీ అభ్యర్థులకు సీట్లు కేటాయిస్తామని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

కొల్లాపూర్ ఎమ్మెల్యే మాతృమూర్తి పర్యటన




కొల్లాపూర్ : కొల్లాపూర్ మండలం, సింగోటం గ్రామంలో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి మాతృమూర్తి బిచ్చమ్మ సింగోటం లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామంలో పర్యటించారు. ప్రజలను ప్రేమతో పలకరిస్తూ.. ప్రజల బాగోగులు అడిగి తెలుసుకుంటూ.. ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ త్వరలోనే ఇండ్ల స్థలాలు కూడా ఇస్తారని, ఇప్పటికే మన గ్రామంలో స్వయంభుగా వెలిసినటువంటి శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుడి పునర్నిర్మాణానికి రూ.15కోట్లు మంజూరు చేయించి త్వరలోనే పనులు కూడా ప్రారంభమవుతాయని ఆమె తెలిపారు. దాదాపు కోటి రూపాయలతో సింగోటం శ్రీవారి సముద్రం అలుగు పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయి. రాబోయే కాలంలో మన గ్రామాన్ని ఇంకా అద్భుతంగా తీర్చిదిద్దుకుందామని ప్రజలతో అన్నారు. ఎమ్మెల్యే మాతృమూర్తి బిచ్చమ్మ వెంట బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ యువకులు ఉన్నారు.

ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



తెలకపల్లి : మండల పరిధిలోని కమ్మరెడ్డి పల్లి గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా బుధవారం గ్రామ ప్రజలు పోచమ్మ తల్లి బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి గృహలంకరణ చేసుకొని బోనాలకు పుష్పాలంకరణ చేసి భాజా భజంత్రీలతో, చిన్నారులు మొలకల బుట్లు, బోనాలను గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి అనంతరం గ్రామంలోని పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. అనంతరం పోచమ్మ తల్లికి మొక్కుబడులు చెల్లించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీసీలు పథకాలకే పరిమితమా?



నాగర్‌కర్నూల్ డెస్క్ : బీసీలను పథకాలకే పరిమితం చేస్తారా ఇదెక్కడి సామాజిక న్యాయం అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్ అన్ని రాజకీయ పార్టీలను ప్రశ్నించారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బుధవారం బీసీ సంఘం నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బీసీ పథకాలకే పరిమితం చేస్తారా, పాలనలో భాగస్వామ్యం కల్పించరా అని నిలదీశారు. కాంగ్రెస్ చేవెళ్లలో ఎస్సీ, ఎస్టీ, డిక్లరేషన్ చేసిన మాదిరిగానే బీసీలకు డిక్లరేషన్ చేయాలన్నారు. బీసీలకు కావాల్సింది డిక్లరేషన్ కాదు వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా 60 అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జడ్చర్ల, మక్తల్, నారాయణపేట, దేవరకద్ర, మహబూబ్‌నగర్ పార్టీలు లేని యెడల ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్, బీజేపీలకు రాజకీయ పతనం తప్పదని హెచ్చరించారు. సామాజిక న్యాయ స్ఫూర్తిగా విరుద్ధంగా 115 అసెంబ్లీ స్థానాలు కేటాయించిన బీఆర్ఎస్ బీసీలకు రాజకీయంగా తీరని అన్యాయం చేసిందని వచ్చే ఎన్నికల్లో బీసీ శ్రేణులు బారాసకు చరమ గీతం పాడటం ఖాయమన్నారు. కార్యక్రమంలో నిరంజన్ యాదవ్, పబ్బతి శ్రీనివాసులు, కేఎం.గౌడ్, శ్రీను, నాగరాజు, రాము పాల్గొన్నారు.

ఉత్తమ పోలీసులకు.. ప్రతిభా పురస్కారాలు





జోగులాంబ గద్వాల : 2023 సంవత్సరానికి పోలీస్ శాఖ లోని వివిధ పోలీస్ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి గౌరవ డీజీపీ అతి ఉత్కృష్ట, ఉత్కృష్ట సేవా పతకాలకు ఎంపిక చేసినట్లు ఎస్పీ కార్యాలయం అధికారులు తెలిపారు. జిల్లా నుంచి పోలీస్ అతి ఉత్కృష్ట సేవా పతకానికి ఈ. నరసింహుడు హెచ్‌సీ అలంపూర్ పోలీస్ స్టేషన్. పీ. కాశయ్య ఏఆర్‌హెచ్‌సీ పోలిస్ సాయుధ దళ కార్యాలయం. స్వాములు హెచ్‌జీ పోలిస్ సాయుధ దళ కార్యాలయం. రమణ రెడ్డి హెచ్‌జీ పోలీస్ సాయుధ దళ కార్యాలయం. ఉత్కృష్ట సేవా పథకానికి.. హెచ్ నాగరాజు ఏఆర్‌హెచ్‌సీ పోలీస్ సాయుధ దళ కార్యాలయం. ఎం.వెంకట స్వామి హెచ్‌సీ కొదండపూర్ పోలీస్ స్టేషన్. సీహెచ్ తులసి రెడ్డి హెచ్‌సీకేటీ దొడ్డి పోలీస్ స్టేషన్. టీ . వేంకటేశ్వర్లు ఏఆర్‌పీసీ సాయుధ దళ కార్యాలయం. యాకూబ్ హుస్సేన్ పీసీ మానో పాడ్ పోలీస్ స్టేషన్. జీ . మస్తాన్ పీసీ కొదండపూర్ పోలీస్ స్టేషన్. రమేష్ హెచ్‌జీ సాయుధ దళ కార్యాలయం. పీ. విజయ్ హెచ్‌జీ సాయుధ దళ కార్యాలయం ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ కె. సృజన నుంచి అతి ఉత్కృష్ట, ఉత్కృష్ట సేవ పతకాలకు ఎంపికైన పోలీస్ అధికారులకు అభినందనలు తెలిపారు.

ఓటర్ల నమోదు పూర్తిస్థాయిలో చేపట్టాలి

- ఆర్డీవో చంద్రకళ



ఉండవల్లి : అల్లంపూర్ నియోజకవర్గం లోని 18 సంవత్సరాలున్న ప్రతి ఒక్కరికీ ఓటర్ జాబితాలో పేరు విధిగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్లకు, అధికారులకు సూచించారు. బుధవారం అలంపూర్ చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పార్టీ కార్యకర్తలు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 8న స్పెషల్ క్యాంపు ద్వారా ఓటర్ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని కోరారు. మహిళలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఓటర్ నమోదు సంఖ్య పెంచాలని సూచించారు. ఈ నెల 19 నాటికి పూర్తి స్థాయిలో ఓటు నమోదు ఉండాలని అధికారులకు ఆదేశించారు. ఇంకా ఏమైనా పొరపాట్లు, మార్పులు ఉంటే సరిచేసి తప్పిపోయిన వారి పేర్లు నమోదు చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిం చాలన్నారు. ఫామ్ -6 ద్వారా ఓటర్ నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల్లోని తహసీల్దార్లు , పార్టీ కార్యకర్తలు , నాయకులు , అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి

- ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఎమ్మెల్యే సతీమణి బురెడ్డిపల్లి సర్పంచ్ బండ్ల జ్యోతి అన్నారు. గద్వాల నియోజకవర్గంలో డ్రైవింగ్ లైసెన్స్ లేని యువతకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వాలనే సదుద్దేశంతో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మెగా ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దాదాపు 100 మందికి లెర్నింగ్ లైసెన్స్(ఎల్ఎల్ఆర్) ధ్రువపత్రాలను బండ్ల జ్యోతి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ లైసెన్స్ పొందాలంటే చాలా సమయం వేచి ఉండాలనే కారణంతో చాలా మంది తీసుకోవడానికి నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇలా అనేక మంది అనుకొని ప్రమాదాల్లో తమ ప్రాణాలను పోగొట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు నిబంధనలు తెలియజేస్తూనే ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించాలనే సంకల్పంతో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ పంపిణీ మేళా వంటి మహత్తర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. వాహనాలు నడిపే ప్రతి వ్యక్తి దగ్గర లైసెన్స్ ఉండాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే సొంత ఖర్చుతో డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, సర్పంచ్ తిక్కన, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయుడు నవీన్ రెడ్డి, ధర్మ నాయుడు, భగీరథ వంశీ, రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్‌కు జన్మదిన శుభాకాంక్షలు



ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జెడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో సరితమ్మ జన్మదిన వేడుకలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి పుస్తకాలు,పెన్నులు అందించి జెడ్పీ చైర్‌పర్సన్‌కు సరితమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

గుడికల్ అలీపీరు స్వామివారిని.. దర్శించుకున్న జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్

ధరూర్ : కేటి దొడ్డి మండలం కేంద్రంలో గుడికల్ అలీపీరు స్వామి మందిరంలో స్వామివారిని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో, అంజి, బీమన్ గౌడ్, రేణప్ప, జ్ఞానేశ్వర్, ఏసు, దస్తగిరి గౌడ్, సుభాష్, గజేంద్ర, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్



జోగులాంబ గద్వాల : జిల్లాలో ఎన్నికలు సజావుగా జరిగేలా సెక్టార్ అధికారులు, పోలీసు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ సమావేశం హాల్‌లో సెక్టోరియల్ అధికారులు పోలీసులతో నిర్వహించిన సమీక్ష లో కలెక్టర్ మాట్లాడుతూ గద్వాల్, ఆలంపూర్ కు సంబంధించిన గత ఎన్నికలలో జిల్లాలోని హెూల్డింగ్ కేంద్రాలలో ఎక్కడైనా డబ్బు ప్రలోభాలకు కారణమైన కేసులు ఉన్నాయా, ఓటర్లను ఇబ్బంది పెట్టె వారు ఉన్నారా, ఓటర్లను భయపెట్టి ఓట్లు వేయకుండా అడ్డుకున్న కేసులు ఉన్నాయ అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గ్రామ పెద్దల సమక్షం లో రివ్యూ చేసి వన్నరబులిటి మ్యాపింగ్ సబ్మిట్ చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్లో వారీగా ఏర్పాట్లు విద్యుత్, తాగునీరు ,ఫర్నిచర్, రోడ్డు సౌకర్యం తదితర సౌకర్యాలపై ఆరా తీశారు. పోలింగ్ స్టేషన్‌కు సరైన రోడ్డు సౌకర్యాలు లేని ప్రాంతాలను గుర్తించాలన్నారు. అన్ని పోలింగ్ స్టేషన్లో సెక్టోరియల్ అధికారులు పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేసి నివేదిక పంపాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్‌పీ. రవి, అదనపు కలెక్టర్ లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాస్, ఆర్డీవో చంద్రకళ, సెక్టోరియల్ అధికారులు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

'గృహలక్ష్మి'కి అర్హులను ఎంపిక చేయాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా లో అర్హత గల నిరుపేదలను గృహలక్ష్మీ పథకంకు ఎంపిక చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో ఎంపీడీవోలు ,తహసీల్దారులతో సమావేశం నిర్వహించి గృహలక్ష్మీ,వయోవృద్ధులకు సంబంధించిన పింఛన్లు ,ప్రత్యేక మహిళా ఓటర్ నమోదు తదితర అంశాలపై చర్చించారు. గృహ లక్ష్మీ పథకం పై కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలు, ఎలాంటి ఇల్లు లేనివారిని గుర్తించి గృహ లక్ష్మీ పథకానికి ఎంపిక చేయాలన్నారు. ఇంటి స్థలం ఉంచి బేస్మెంట్ వరకు ఇల్లు నిర్మించుకునే స్తోమత గల వారిని గుర్తించాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో, మండలాల వారీగా అర్హత కలిగిన వారి జాబితాను త్వరగా పంపించాలని ఎంపీడీవోలను ఆదేశించారు. అలాగే పింఛన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు నమోదు చేసి పంపాలన్నారు. పింఛన్‌కు దరఖాస్తు చేసుకునే వారివి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు విచారణ చేసి పంపాలని ఆదేశించారు. జిల్లాలో పింఛన్ గుర్తింపులో సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఓటర్ నమోదు కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. కొత్తగా ఓటర్ నమోదు చేసుకునేవారు ఫారం-6 ద్వారా నమోదు చేసుకో వాలని సూచించారు. ఓటర్లకు ఏ పిక్ కార్డులు అందజేసేలా తహసీల్దార్‌లు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 8న యువ మహిళా ఓటర్ల నమోదు క్యాంపు కార్యక్రమంలో అందరూ యువ తులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్య, రెవెన్యూ, వెల్ఫేర్ శాఖ ల సమన్వయం తో ఓటర్ల నమోదు కార్యక్రమం జరగాలని, ఈ నెల 19న చివరి తేది ఉందని, మండలం,



గ్రామం వారీగా అందరూ ప్రత్యేక మహిళా ఓటరు నమోదు కార్యక్రమం లో పాల్గొనెందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఎవరైతే మిగిలి పోయిన ఓటర్లు ఉన్నారో వారిని గుర్తించి తప్పని సరిగా నమోదు చేయించాలని, బీఎల్ ఓ లు తప్పని సరిగా ఉండాలన్నారు. మండలం వారీగా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాస్, ఆర్డీవో చంద్రకళ, ఎంపీడీవోలు, తహసీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలోని మున్సిపాలిటీలలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ చాంబర్ లో మున్సిపల్ కమిషనర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు నిధులు కేటాయించిందని, వాటికి సంబంధించిన పనుల ప్రణాళిక తయారుచేసి పంపాలని ఆదేశించారు. గద్వాల మున్సిపాలిటీకి రూ. 50 కోట్లు, ఐజ, వడ్డేపల్లి, అలంపూర్ మున్సిపాలిటీలకు ఒక్కొక్కటి రూ. 25 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేసిందని తెలిపారు.గద్వాల మున్సిపాలిటీలో ప్రభుత్వ స్థలంలో సుందరమైన పార్క్ ఏర్పాటుకు ప్రణాళిక తయారు చేయాలన్నారు. అలాగే స్టేడియం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.మున్సిపాలిటీలలో లైటింగ్, రోడ్లు, డివైనింగ్ ,డ్రైనేజీ, శానిటేషన్ తదితర పనులపై అన్ని వార్డులలో పనులు నిర్వహించేందుకు తగు ప్రణాళికతో నివేదిక పంపాలన్నారు. అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలో శానిటేషన్, రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జి తదితర పనులకు ప్రణాళిక తయారు చేయాలన్నారు. ప్రసాద్ స్కీంకు వెళ్ళే దారిలో ఉన్న కలువ బ్రిడ్జి ఎనుల ప్రణాళిక తయారు చేయాలన్నారు. లైబ్రరీ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రక్క మొక్కలు నాటేందుకు అవెన్యూ ప్లాంటేషన్, ట్రిగార్డ్ సెంట్రల్ లైటింగ్ కు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. వడ్డేపల్లి మున్సిపాలిటీలో నీటి సరఫరా, రోడ్లు, డివైడర్లు ఇంకా అవసరమైన వాటికి ప్రణాళిక తయారుచేయాలన్నారు. ఐజ మున్సిపాలిటీ పరిధిలో అవసరమైన చోట రోడ్లు, డ్రైనేజీ, డివైడర్, అవెన్యూ మొక్కలు ప్లాంటేషన్ ఇతర వసతులు కల్పించేలా తగు ప్రణాళికలు సిద్ధం చేసి పంపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, గద్వాల, ఐజ, వడ్డేపల్లి, అలంపూర్ మున్సిపాలిటీ కమిషనర్లు నరసింహ, నిత్యానంద్, సందీప్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి

అలంపూర్ : వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మాల బ్యాగరి కాటికాపర్లైన తమ సమస్యలు పరిష్కరించాలని బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ గురురాజ్ కు కాటికాపర్లు పలు డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 45 సంవత్సరాలు నిండిన కాటికాపర్లకు పెన్షన్ ఇవ్వాలని, 60 సంవత్సరాలు నిండిన వారికి జీవిత బీమా సౌకర్యం కల్పించాలని, కుటుంబంలోని ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డు మంజూరు చేయాలని, మాలబ్యాగరి కాటికాపర్లకు మూడు ఎకరాల భూమి ఇవ్వాలని, తమ పిల్లలకు కేజీ టు పీజీ వరకు మెరుగైన ఉచిత విద్యను అందివ్వాలని, వైకుంఠధామం, స్మశాన వాటికల్లో పనిచేస్తూ కాటికాపర్లుగా పనిచేస్తున్న తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలబ్యాగరి కాటికాపరి సంఘం జిల్లా అధ్యక్షులు కె.నగేష్ , ఉపాధ్యక్షుడు కె.నాగరుజు,కంచుపాడు గ్రామ అధ్యక్షులు కె.మద్దిలేటి, వెంకటస్వామి, పి.రాజశేఖర్, పి.రంగస్వామి, బాలచంద్రుడు, రవీందర్, కె.మద్దిలేటి, మధుబాబు, బి.వెంటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



అంబేద్కర్ కృషి వల్లే .. బలహీన వర్గాల గుర్తింపు

- వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామేశ్వరమ్మ
- గంజిపేటలో అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలాల వల్లే నేడు సమాజంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు గుర్తింపు లభిస్తుందని గద్వాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామేశ్వరమ్మ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గంజిపేటలో అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్‌ని స్ఫూర్తిగా తీసుకొని యువత అభ్యుదయ భావాలతో, సన్మార్గంలో నడవాలని సూచించారు. గద్వాల పట్టణం గంజిపేటలో ఇన్నేళ్ల తర్వాత ప్రజల సహాయ సహకారాలతో నూతన విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం అభినందనియమన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టుల్లో కూడా సీఎం కేసీఆర్ రిజర్వేషన్లు అమలు చేశారని, దీంతో ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన కులాలకు కూడా ఉన్నత పదవులు వస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు రంజిత్, ఇఫ్ట్ జిల్లా కన్వీనర్ గంజిపేట రాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోళ్ల హుస్సేన్, జమ్మన్న, కోళ్ల రమేష్, దోర్నాల రమేష్, శివకుమార్, కొండన్న, వెంకట్రాములు, గోపాల్, బాబు, అంజి ఆంజనేయులు, గోవర్ధన్, అశోక్, ప్రభాకర్, చిన్న, గోవిందు, కోళ్ల ప్రభాకర్, రవి, కుమార్, శివకుమార్, జయరాం, శంకర్, వెంకటేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



స్పెషల్ డ్రైవ్ నిర్వహించండి



జోగులాంబ గద్వాల : గద్వాల డీటీఓ పురుషోత్తం రెడ్డిని సోమవారం టీఎస్‌ఆర్టీసీ గద్వాల డిపో మేనేజర్ ఆర్. మంజుల కలిసి ఓవర్లోడుతో వెళ్తున్న ప్రైవేట్ వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కోరారు. జోగులాంబ గద్వాల జిల్లా రవాణాపై చర్చించి ప్రైవేట్ వాహనాలలో ప్రమాదకరంగా వెళుతున్న తీరును డీటీ ఓ కి తెలియజేశారు. డీటీఓ ప్రైవేట్ వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో డిపో మేనేజర్ ఆర్ మంజుల , ఏఎంఎఫ్ జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం

- వైస్ ఎంపీపీ మేకల సుమతి

గట్టు : మండలంలోని బోయాలగుడెం అంగన్‌వాడీ కేంద్రాల్లోని పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైస్ ఎంపీపీ మేకల సుమతి రామాంజనేయులు హాజరయ్యారు. ఈ సమావేశంలో చిరుధాన్యాలు పై అవగాహన కల్పించారు.1000 డేస్ ప్రాముఖ్యతపై వైస్ ఎంపీపీ మాట్లా డుతూ తల్లిపాలే శిశుకు ఎంతో శ్రేష్ఠమైనవనిఅన్నారు. అంతే కాకుండా మూ డు సంవత్సరాల వరకు పిల్లలకు తల్లిపాలిస్తే ఎంతో ఆరోగ్యంగా ఉంటారన్నారు .ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వాసంతి , వైస్ ఎంపీపీ అంగన్‌వాడీ టీచర్స్అరుణ, మల్లమ్మ రామేశ్వరమ్మ పాల్గొన్నారు.



డీఎస్సీ (టీఆర్‌టీ) కోచింగ్ తరగతుల ప్రారంభం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల ఎమ్మెల్యే గౌరవ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేసీఆర్ స్టడీ సర్కిల్ లో ఉచిత డీఎస్సీ(టీఆర్‌టీ) కోచింగ్ కి దరఖాస్తు చేసుకున్న యువతీ, యువకులు 9వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు ఈ-లెర్నింగ్ ఆన్లైన్ క్లాసులు,ఆఫ్ క్లాసులు ప్రారంభించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.దరఖాస్తు చేసుకున్న యువతీ, యువకులు విధిగా హాజరు కావాలని పేర్కొన్నారు. ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకొని వాళ్ళు ఉంటే తరగతుల ప్రారంభోత్సవానికి హాజరై దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

రేపు గరికపాటి వర్ధంతి

జోగులాంబ గద్వాల : గరికపాటి రాజారావు వర్ధంతిని పురస్కరించుకొని ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో (ఈ నెల 8న)శుక్రవారం సాయంత్రం 5 గంటలకు స్థానిక టీఎన్జీవో భవనంలో గరికపాటి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుందని ప్రజానాట్యమండలి జిల్లా గౌరవ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అలీ అక్బర్ ఆశన్నలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజానాట్యమండలి కళాకారులు అభ్యుదయ, సామాజిక గేయాలు ఆలపిస్తారని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమానికి పట్టణ ప్రజలు, వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అంకితాభావంతో పనిచేయాలి

- జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి

వనపర్తి రూరల్ : వసతి గృహ సిబ్బంది విధుల పట్ల అంకితాభావంతో పనిచేయాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం పెద్దమందడి మండల కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాలు శుభ్రంగా లేకపోవడం చూసి వసతి గృహ సిబ్బంది, వసతి గృహ సంక్షేమ అధికారిపై అగ్రం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబల్లే అవకాశం ఎక్కువగా ఉన్నందున వసతి గృహం పరిసరాలు వంటగది మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రతిరోజు తాజా కూరగాయలతో వండి విద్యార్థులకు వేడి భోజనం అందించాలని, వసతి గృహ సంక్షేమ అధికారి, సిబ్బందిని ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించి మెనూ ప్రకా రం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. చదువులో విద్యార్థుల సామర్థ్యం తెలుసుకునేందుకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. పదో తరగతి విద్యార్థులతో వివిధ అంశాలపై చర్చించారు. విద్యార్థులు ఇంగ్లీష్ పరిజ్ఞానంలో ముందుండాలన్నారు. చదువులో వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా వసతి గృహ సంక్షేమ అధికారి కృషి చేయాలన్నారు. అంతకుముందు వసతి గృహంలో విద్యార్థులకు అనుకూలంగా చేపట్టే చిన్న చిన్న మరమ్మతుల పనులను బాత్రూమ్‌కి డోర్స్ కిటికీల నుంచి దోమలు రాకుండా ఏర్పాటు చేసే పనులను పరిశీలించారు. వసతి గృహంలో ఈ మరమ్మత్తుల కోసం కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సహకారంతో పెద్దమందడి ఎంపీపీ పానుగంటి కమలేశ్వరరావు ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ ప్రత్యేక నిధులతో ఈ పనులు జరుగుతున్నాయన్నారు. స్థానిక ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, పెద్దమందడి సర్పంచ్ వంగూర్ నరసింహారెడ్డి సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి పి. శివయ్య, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వడ్డేపల్లి పురపాలక సంఘ కార్యాలయము;; జోగుళాంబ గద్వాల జిల్లా నోటిస్

ఫైల్ నెం.**A1/2825/2023**

విషయము ;వడ్డేపల్లి పురపాలక సంఘం-రెవెన్యూ విభా గము-శ్రీ.గొల్ల వెంకటేశ్వర్లు తండ్రి పోలకంటి వీరన్న గారు ఇంటి నెంబరు. 11-72/**A1(Assessment No.1207202751)**,గల గృహమునకు పేరు సరిచే యుట/పునరుద్ధరించుట గురించి.

సూచన; శ్రీ.గొల్ల వెంకటేశ్వర్లు తండ్రి పోలకంటి వీరన్న గారి దరఖాస్తు తేది;;10.08.2023.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా? శ్రీ.గొల్ల వెంకటేశ్వర్లు తండ్రి పోలకంటి వీరన్న గారు వడ్డేపల్లి పురపాలక సంఘ పరిధిలోని ఇంటి నెంబర్ 11-72/**A1(Assessment No.1207 202751)**,గల గృహమును తన పేరు మీద అనగా శ్రీ.గొల్ల వెంకటేశ్వర్లు తండ్రి పోలకంటి వీరన్న గారి పేరు మీద ఈ కార్యాలయ రికార్డుల యందు పేరు సరిచేయవలసిందిగా/ పునరుద్ధరించవలసిందిగా ధరఖాస్తు సమర్పించియున్నారు.ఇట్టి ధరఖాస్తుతో పాటు తన పేరు మీద పూర్వపు.గ్రామ పంచాయితీ కార్యాలయము వడ్డేపల్లి పంచాయితీ కార్యదర్శి గారు నెం.ఎ/21/2018 తేది. 21.05.2018 ద్వారా జారీ చేసిన ఇంటి యాజమాన్య ధ్రువపత్రమును దర ఖాస్తుకు జత చేసి తన పేరును కార్యాలయ రికార్డుల యందు పేరును సరిచేయవలసిందిగా/పునరుద్ధరించవలసిందిగా కోరియున్నారు.

దరఖాస్తుదారుడు సమర్పించిన ధరఖాస్తును పరిశీలన చేయగా ఇట్టి గృహము ప్రస్తుతము శ్రీ.పొలుకంటి వీర య్య తండ్రి చిన్న హనుమన్న,ఇంటినెంబర్ 11-72/ **A1(Assessment No.1207202751)**,శాంతినగర్,వడ్డేపల్లి,జోగులాంబ గద్వాల్ జిల్లా గారి పేరున ఈ కార్యాలయ రికార్డుల యందు నమోదు కాబడి ఉన్నది.కానీ ఇట్టి గృహము తన పేరున అనగా శ్రీ.గొల్ల వెంకటేశ్వర్లు తండ్రి పోలకంటి వీరన్న గారి పేరున **Online** రికార్డుల యందు నమోదు కావాల్సి ఉన్నప్పటికి పొరపా టుగా తన తండ్రి అయిన శ్రీ.పొలుకంటి వీరయ్య తండ్రి చిన్న హనుమన్న గారి పేరును నమోదు చేసినారని అలా నమోదు చేసిన పేరును తొలగించి మరల నాపేరు అనగా శ్రీ.గొల్ల వెంకటేశ్వర్లు తండ్రి పోలకంటి వీరన్నగా కార్యాలయ రికార్డుల యందు పేరు సరిచేయగలరని/పునరుద్ధరించడలని ధరఖాస్తు ద్వారా కోరియున్నారు.

కావున పై చూయించిన ఇంటి నెంబర్.11-72/**A1(A ssessment No.1207202751)**,గల గృహము ను శ్రీ.గొల్ల వెంకటేశ్వర్లు తండ్రి పోలకంటి వీరన్న గారి మీద ఈ కార్యాలయ రికార్డుల యందు పేరు సరిచేసే విషయములో/పునరుద్ధరించే విషయములో వారి కుటుంబ సభ్యులతో కానీ, బంధు మిత్రులతో కానీ లేదా ఎవరైనా ప్రజలకు కానీ ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో తగిన సాక్షాధారాలతో,ధృవ పత్రములతో ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి (15) రోజులలోపు ఈ కార్యాలయమునకు లిఖిత పూర్వకంగా అభ్యంతరములకు తెలియజేయగలరని కోరనైనది.లేనిచో శ్రీ.గొల్ల వెంకటేశ్వర్లు తండ్రి పోలకంటి వీరన్న గారు దరఖాస్తులో చూయించిన అన్ని విషయములు వాస్తవమేనని.నిజమని భావించి తన పేర్కొన్న విధంగా ఈ కార్యాలయ రికార్డుల యందు తన పేరున పేరు సరిచేయబడును/పునరుద్ధరించబడు ను అని తెలియజేయనైనది.

కమీషనర్
వడ్డేపల్లి పురపాలక సంఘం

నవతెలంగాణ 5
నారాయణపేట
గురువారం 07 సెప్టెంబర్ 2023

వైభవంగా బోనాలు



వెల్దండ : మండలకేంద్రంలో బుధవారం జరిగిన బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు ఆచారి బోనాల వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి , సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల వేడుకల్లో పోతురాజుల విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఏఎస్ఐ

మరికల్ : జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు .. మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మధ్వార్ గ్రామంలో బుధవారం ఏఎస్ఐ శంకరయ్య ఆధ్వర్యంలో కళాబృందం పోలీసులు ప్రజలకు సామాజిక అంశాలపై పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శంకరయ్య మాట్లాడుతూ... ప్రస్తుతం దొంగతనాలు ఎక్కువగా జరుగుతు న్నాయని, ప్రజలు గ్రామాలలో అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా వేరే ఊరికి వెళ్లిన, ఫంక్షన్స్ కు వెళ్లిన, పొలం పనులకు వెళ్లిన పక్క ఇంటి వాళ్లకి, లేదా సంబంధిత పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. తమ విలువైన బంగారు వస్తువులు, డబ్బులు బ్యాంకు లాకర్లలో దాచుకోవాలని ఎక్కువ మొత్తంలో ఇంట్లో పెట్టుకొరాదని సూచించారు.అలాగే గ్రామాల్లో కొత్త వ్యక్తులు, అనుమానిత వ్యక్తులు వస్తే వెంటనే సంబంధిత లోకల్ పోలీసులకు, డయల్ 100 కి సమారాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పిల్లలు, యువకులు, కళాబృందం పోలీసులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, రూక్య నాయక్ కానిస్టేబుల్స్ తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనుల్లో నాణ్యత పాటించాలి

- నారాయణపేట కలెక్టర్ కోయ హర్ష
- కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను పరిశీలన

కోస్గి : మున్సిపాలిటీ కేంద్రంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం కోస్గి మున్సిపాలిటీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీలను పూర్తిచేయాలని, ప్రజల తాగునీటి అవసరాల కోసం ప్రత్యామ్నాయ మార్గాలను చేపట్టాలని ఆదేశించారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న ఇళ్లను తొలగించని కుటుంబాలతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని పనులను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణం పనులు సత్వరం పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో నిర్మించే సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలన్నారు. నాగుల బావి సమీపంలోని కల్వర్టు కాంపౌండ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణంలో పురాతన ఇండ్లు ఉంటే తొలగించాలనీ తాసిల్దార్ ను ఆదేశించారు. నాచారం కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని కంపచెట్లు పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు. కాంపౌండ్ వాల్ పనులు పూర్తి చేయాలన్నారు. పాఠశాల స్థితిగతులపై జిల్లా కలెక్టర్ అధికారితో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామకృష్ణ, పబ్లిక్ హెల్త్ ఇది విజయ భాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, డి మల్లేష్, ఏ ఈ జ్ఞానేశ్వర్, విలోక్ విష్ణు,తేజ, నరేష్, కార్తీక్, మున్సిపల్ కమిషనర్ శశిధర్, కేజీబీవీ ప్రిన్సిపాల్ విజయ, తాసిల్దార్ బక్క శ్రీనివాసులు, పి ఆర్ బాబురావు, వైద్యులు అనుదీప్, నాయకులు మేకల రాజేష్ ఉన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



ఊట్కూర్ : మండలకేంద్రమైన ఊట్కూర్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఊట్కూర్ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి లైన్స్ క్లబ్ వారు ఎల్కోటి జనార్ధన్ రెడ్డి ఎంపీటీసీ హనుమంతు పి ఆర్ టి యు జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి ఉపాధ్యాయుల బృందం గ్రామ పెద్దలు లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మురుగుగా భగీరథ నీరు



మరికల్ : మండల కేంద్రంలో 167వ జాతీయ రహదారి పక్కన పెద్ద చెరువు నీళ్ల , సబ్‌స్టేషన్ వద్ద భగీరథ పైప్లైన్ గేటువాల్ ఏర్పాటు చేసిన దానిపై, పైకప్పు లేకపోవడంతో మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షపు నీరు మురుగు నీటిలో , కప్పలు ,క్రిమి కీటకాలు,. చనిపోయి దుర్వాసన వస్తుంది. నీళ్ల నిల్వ ఉండడం పై అధికారుల నిర్లక్ష్యంతో ఇలాంటి కలుషితమైన నీరు తాగడం ద్వారా ప్రజలు వివిధ రకాల రోగాల బారిన పడే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్పందించి భగీరథ పైపులోని గేటు వాల్ పై పైకప్పు ఏర్పాటు చేయాలని, పెద్ద చెరువు నీటి ని కాలువల ద్వారా పెద్ద రోట్నాల వరకు మళ్లించి , నీరు కలుషితం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా గెల్వలాంబ ఉత్సవాలు



వంగూరు : గెల్వ లాంబ మాత బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం తెలుగువారి బోనాలు సాంప్రదాయ బద్ధంగా అమ్మవారికి నైవేద్యంగా సమర్పించడం జరిగింది. బోనంకుండ వివిధ అలంకరణలతో మహిళలు సంప్రదాయపద్ధంగా కట్టు బొట్టు నగలు ధరించి కోరితే కోరికలు తీర్చే తల్లి గెల్వలాంబ మాతకు ఘనంగా బోనాలు తీయడం ఆనవాయితీగా మారిందని కుల పెద్దలు తెలిపారు. గెల్వ లాంబ మాత బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ తెలిపారు. అంగరంగ వైభవంగా ఆలయం విద్యుత్ దీపాలతో మామిడి తోరణాలతో ఏర్పాటు చేశారు. భక్తులు బోనం కుండా వివిధ అలంకరణలతో కట్టుబొట్టు సాంప్రదాయబద్ధంగా భక్తులు నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు కులస్తుల పెద్దలు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి..



వెల్దండ : మండలంలోని శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై ఎక్కడో ఒకచోట సద్గురు సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణం ఏర్పాటు కొరకు స్థలం కేటాయించాలని మండల గిరిజన సంఘాల ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ రవికుమార్‌కు వినతి పత్రం అందజేశారు. దేవాలయ నిర్మాణ స్థలం కోసం ఇప్పటికీ కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కలవడం జరిగిందని , ఎమ్మెల్యే తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. అనువైన ప్రభుత్వ భూమిని చూయించి దేవాలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. గ్రామంలో గిరిజన సంఘ నాయకులు జైపాల్ నాయక్, గోపాల్ నాయక్ , పండు నాయక్ , సురేష్ నాయక్ , తారా సింగ్ , లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీపీ



పెద్దకొత్తపల్లి : మండలంలోని జొన్నలబొగుడ గ్రామ మాజీ సర్పంచ్ ,ఎంపీటీసీ దూలియా నాయక్ బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలిసిన ఎంపీపీ సూర్య ప్రతాప్‌గౌడ్ గ్రామానికి వెళ్లి దూలియానాయక్ మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధూల్య నాయక్ సేవలు మరువలేనివని ఆయన గ్రామానికి సర్పంచ్‌గా ఎంపీటీసీగా గెలిచి పలు సేవలు అందించారని ఎంపీపీ అన్నారు. ఆయన వెంబడి గంట్రావుపల్లి సర్పంచ్ చిన్నయ్య, దేవుని తిరుమలాపూర్ సర్పంచ్ వి సత్యం ,వెన్న చర్ల ఎంపీటీసీ రవి కుమార్, విష్ణు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ శిశు సంక్షేమమే ధ్యేయం..

- బాలల రక్షణ సంక్షేమ జిల్లా అధికారి రాంబాబు



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని మైనార్టీ జూనియర్ బాలుర కళాశాలలో బుధవారం విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల రక్షణ సంక్షేమ అధికారి రాంబాబు మాట్లాడుతూ సఖీ , చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సంయుక్త అధ్వర్యంలో బాల రక్షా భవన్‌లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, బాలల సంక్షేమ సమితి, బాలల న్యాయ మండలి, ప్రత్యేక పోలీసు విభాగం, జాతీయ బాల కార్మిక నిర్మూలన పథకం, చైల్డ్ లైన్ అన్ని కలిపి ఒకే చోట అందుబాటులో ఉంటాయని, బాలల రక్షణకు సంబంధించిన అన్ని అంశాలను సంబంధిత శాఖల అధి కారుల సమన్వయంతో బాల బాలికలకు ఇబ్బందులు తొలగిపోయి వారికి రక్షణ వసతి చదువు దొరుకుతుందని తెలిపారు. మహిళా సంరక్షణే ధ్యేయంగా జిల్లా యంత్రాంగం, న్యాయ, మహిళా, శిశు సంక్షేమం, పోలీస్ శాఖల సమన్వయంతో సఖి సెంటర్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇది 24 గంటలపాటు అందుబాటులో ఉంటూ బాధిత మహిళలకు అండగా నిలుస్తుందని అన్నారు. స్త్రీలు ప్రధానంగా ఎదుర్కొనే వేధింపులు, గృహహింస, వరకట్న సమస్యలు, అక్రమ రవాణా, లైంగిక దాడులు వంటి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు సఖి కేంద్రం కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సఖీ సెంటర్ న్యాయ నిపుణులు కృష్ణయ్య చైల్డ్ హెల్ప్ కేర్ వర్కర్ రవిరాజు కేర్ వర్కర్ మంజుల పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



మాగనూర్ : ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించిన ఎంఈఓ వెంకటయ్య. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డ్స్ పొందిన మాగనూరు ,నేరడుగం గ్రామ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు వెంకటయ్య, దీప, స్వప్న, వాణి, పావని లకు పీఆర్టీయూ టీఎస్ మాగనూరు మండల శాఖ ఆధ్వ ర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ వెంకటయ్య తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన వారికి శాలువా పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఇకముందు కూడా రాష్ట్రస్థాయిలో ఉత్తం ఉపాధ్యాయులుగా అవార్డు పొందాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో మండల్ నోడల్ అధికారి యూ. వెంకటయ్య, మాగనూరు కాంప్లెక్స్ హెచ్ఎం నరసింహులు, సీనియర్ ఎల్ ఎఫ్ ఎల్, హెచ్ఎంలు తిరుపతి,పీఆర్టీయూ టీఎస్ మాగనూరు మండల అధ్యక్షులు నరేందర్, ప్రధాన కార్యదర్శి తిమ్మన , గౌరవ అధ్యక్షులు బలరాం, శివ, రాజప్ప, సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, గాయత్రి రమేష్, వెంకటేష్, ఉపాధ్యా యులు ప్రశాంత్ , శ్రీనివాస్, డేవిడ్, ఉపాధ్యాయురాలు శ్రీమతి. విశాలాక్షి, శశిరేఖ, భవ్యశ్రీ , శ్రీమతి,విద్య పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





పెబ్బేర్ : మాంటిసోరి ప్లే వే పాఠశాల లో కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. అందులో భాగంగా చిన్నారిని విద్యార్థులు గోపికలు, చిన్ని కృష్ణుల పాత్రలలో వారి యొక్క తల్లిదండ్రులను ఉపాధ్యాయులను తోటి విద్యార్థులను ఎంతగానో కృష్ణ గోపికల పాత్రల్లో ఎంతగానో ఆకర్షించారు. అందులో భాగంగా ఉట్టి కార్యక్రమం నిర్వహిం చారు. ప్రాథమిక స్థాయిలో చైతన్ 4వ తరగతి ఉట్టి కొట్టడం జరిగింది , ఉన్నత స్థాయిలో పదవ తరగతి చరణ్ ఉట్టి కొట్టడం జరిగింది. పాఠశాల తరపున విద్యార్థులకు తల్లిదండ్రులకు రాజేందర్ గౌడ్ సార్ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.

మదనాపురం : మండల కేంద్రంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను యాదవులందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు ఉట్లు కొట్టి, నృత్యాలు చేశారు. ఇండల్లో కృష్ణుడి దగ్గర ప్రత్యేక పూజలను భక్తిశ్రద్ధలతో చేసి పండగ వాతావరణాన్ని నెలకొల్పారు. ఆంజనేయ దేవాలయం నుంచి గ్రామం గుండా కృష్ణుని ఊరేగిస్తూ భజనలతో,పాటలతో భక్తిని చాటారు. చిన్నారులు, మహిళలు పలు వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జన్మాష్టమి సందర్భంగా అన్నదానం చేశారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు యాదవులకు శుభాకాంక్షలు తెలిపారు.

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని మాస్టర్ మైండ్స్ హై స్కూల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సాంస్కృతితో కార్యక్రమాలు నిర్వహించారు విద్యార్థులందరూ సరదాగా ఉట్టి కొట్టారు. పాఠశాలల్లోని ఉపాధ్యాయులు పిల్లలకు ప్రోత్సాహాన్ని కలిగించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.గౌతమ్ కుమార్ , ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు



నేడు ఉట్కూర్‌కు ఎమ్మెల్యే రాక

ఊట్కూర్ : ఉట్కూర్‌కు గురువారం మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి విచ్చేస్తున్నట్లు స్థానిక తహసీల్దార్ సతీష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఉదయం 11:30 గంటలకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

నేడు నర్వ మండలంలో ఎమ్మెల్యే పర్యటన

నర్వ : నర్వ మండలంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి గురువారం పర్యటించనున్నట్లు బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహించేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గొల్లకురుమ సోదరులకు గొర్రెల పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పశు సంవర్ధక అధికారులు మండలంలోని ఆయా గ్రామాల గొల్ల కురుమ సోదరులు, బీఆర్ఎస్ మండల నాయకులు సర్పంచులు, ఎంపీటీసీ లు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

దరఖాస్తులు ఆహ్వానం

కందనూలు : నాగర్ కర్నూల్ పట్టణంలోని నెలికొండ గేట్ సమీపంలో గవర్నమెంట్ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఒప్పంద ప్రాతిపదికన జంతుశాస్త్రం బోధించుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 12 వ తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకు కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలని, అభ్యర్థులు పీజీలో కనీసం55శాతం మార్కులు కలిగి ఉండాలి. నెట్ /సెట్ / పీహెచ్డ్ కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు.

నేడు కృష్ణాష్టమి ఉత్సవాలు

నర్వ: నర్వ మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో కృష్ణాష్టమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుందని నిర్వాహకులు గోకుల్ సింగ్ తెలిపారు. గురువారం ఉదయం 11:00 నుంచి స్వామివారికి అలంకరణ, ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు రాత్రికి అఖండ భజన నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం పూజ కార్యక్రమం తో పాటు, పల్లకీ సేవ, మధ్యాహ్నం రథోత్సవంతో పాటు పాల ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు, తమ పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు





మాగనూర్ : మండల కేంద్రంలోని మార్గదర్శి విద్యాలయంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణ ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు పాల ఉట్ల కార్యక్రమాన్ని నిర్వహించి పాలఉట్ల కార్యక్రమంలో పాల ఉట్టిని కొట్టి ఒకరికొకరూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డీ. నరసింహులు , మేనేజ్మెంట్ అధ్యక్షులు ప్రహల్లాద రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వనిత, ఆశా మేడం, నాగేశ్వరి, ఈ రేణుక, జి రేణుక, నర్మద, రమేష్ గౌడ్ ఆకాష్, మహేష్, వెంకటయ్య గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : మండలంలోని ఎర్గట్‌పల్లి గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో బుధవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వేషాధారణ ఆకట్టుకుంది. అలాగే పోషణ్ అభియన్‌లో భాగంగా మేరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ మేజర్ గీత అంగన్‌వాడీ టీచర్స్ ఆయా అంగన్‌వాడీ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటిక స్థలం కేటాయించాలని వినతి

ఆత్మకూరు : ముస్లిం స్మశాన వాటిక పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరుతూ బుధవారం తహసీల్దార్ రాజు వినతిపత్రం సమర్పించారు. పట్టణంలో ముస్లింల స్మశాన వాటిక స్థలం సరిపోవటం లేదని, ప్రభుత్వ స్థలం జూరాల శివారులో ఉన్నట్లు తెలిసింది. ఇట్టి భూమిని గతంలో కూడా సర్వే చేయించడం జరిగింది. ఈ స్థలాన్ని ముస్లిమ్స్ స్మశాన వాటికకు అప్పజెప్పాలని కోరారు . ఈ కార్యక్రమంలో ముస్లిం స్మశాన వాటిక పరిరక్షణ కమిటీ అధ్యక్షులు గైసుద్దీన్ , కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

